


# News Update
# July 2024

abhaya
FOUNDATION

**abhaya FOUNDATION**
an assurance for no fear

# About abhaya News Update


abhaya touches the heart of every one's life through its social work. betterment of human lives and we need your kind consideration, care and support. Your association with abhaya and feedback would help us transform lives and help people reach their full potential.

We are committed to support and empower the most deserving communities in the country. abhaya team upholds its noble activities every month through this news letter. abhaya Soul Dears (Volunteers) work tirelessly with abhaya's project work related data, updates, reports, photos, feedbacks, quotes, donations, etc., to design and update every news. The "abhaya News Update" reaches about 25,000 abhaya donors, well wishers, supporters, corporate, NGOs and others across the globe in the first week of every month by email and further posted on FB, WhatsApp, abhaya web links, Blog and Twitter, reaching another 25,000 people. This task of sharing our experiences with people has been going on since 2006. We aim to make people aware of our tremendous effort at abhaya for the

please share this newsletter within your community. With your support, we can create significant and long-term change in the social work for people who rely on it.

**Editorial Team**
Balachandra, Founder
Dr K Sailatha (Content/Editing)
A Rajasekhar Reddy (Special design support)
G Srinivasulu (Designing & Publishing)
J. Naga Suresh Kumar (Content & Designing)

**STOP**
**READ**
**MOVE**



## INDEX


| | |
|---|---|
| Victory to Bharat | 3 |
| CSR Update - Telangana | 5 |
| CSR Update - KAR / TN | 17 |
| abhaya Hunt the Summer | 18 |
| NGO Update - South India | 19 |
| abhaya CCL Campus - AP | 22 |
| abhaya Home of Happiness | 23 |
| Educare Update | 25 |
| Educare - Compass | 26 |
| ask Bharat | 30 |
| abhaya Bhavita | 31 |
| Bharata Darshan | 32 |
| Breathing Bharat | 34 |
| abhaya SoulDears | 35 |
| Feedback | 37 |
| Bank Details | 38 |

# VICTORY *To Bharat*

India's wait for a major title came to an end at the Kensington Oval in Barbados. India seemed down and out at one point with South Africa needing just 30 runs to win off the last 30 balls but Jasprit Bumrah, Arshdeep Singh and Hardik Pandya, along with the Indian fielders, somehow pulled things back. India ended up winning the final by seven runs and thus became the first team ever to go an entire T20 World Cup tournament unbeaten. This is India's second T20 World Cup title, having won the inaugural edition of the tournament all the way back in 2007.

There was a new sunrise for Indian cricket on the banks of the North Atlantic Ocean. All the agony of losing at the final hurdle is a thing of the past. The balm for years of hurt - that reached its crescendo on November 19 last in Ahmedabad when India lost to Australia in the final of the 50-over World Cup - has been provided by a group of brave hearts who refused to give up.




In lifting the T20 World Cup after 17 long years, India gave Virat Kohli the ultimate T20 farewell as he announced his retirement from the format while accepting the Man of the Match award.



There can be a million moments that you'll keep talking about all your lives, but the one that will never be forgotten is Suryakumar Yadav's outstanding catch off the first ball of the 20th over. South Africa needed 16 runs off the last over and Hardik Pandya was the desperate choice. A yorker gone wrong had been hit in the air and it seemed to be going for six, but only until Suryakumar completed a catch that will be remembered as the most memorable, after the one taken by Sreesanth to send Misbah-ul-Haq home off the last ball of the 2007 final.

It was a battle of nerves after that and Hardik, who has gone through so many upheavals in his life recently, kept landing every ball on the spot. As Keshav Maharaj's last shot went nowhere, Hardik just sat down on the pitch with tears in his eyes. He had redeemed himself and so had Team India.

It wasn't just the last over. Hardik had the ball in his hand when Heinrich Klaasen and Miller were going great guns. All South Africa needed were 26 off 25 balls. Jasprit Bumrah's over had been negotiated, the flags were being folded, the journalists were switching their laptops off. Hardik bowled one slightly wide and Klaasen, who probably believed the World Cup was theirs by then, tried a punch that got a nick and went to the wicketkeeper. And that's where the infamous South African choke started setting in.

A team that had played with remarkable positivity until then started thinking about losing the game. Once such emotions start creeping in, there's a man in the Indian lineup who can simply hammer you. In came Bumrah for the 18th over and Marco Jansen's stumps were shattered. South Africa managed virtually nothing from those six balls and that turned the game. South Africa stuttered and stumbled, as they always do.

And now let's talk about a man who might not have played this game if the world had had its way. Captain Rohit Sharma had said before the final that Kohli was saving his best for the final. And how the 'King' kept his word!



# VICTORY *To Bharat*

ICC MEN'S T20 WORLD CUP WEST INDIES & USA 2024

**176/7** India recorded the highest total in the final of the T20 World Cup, bettering Australia's 173/2 vs NZ in Dubai on Nov 14, 2021. India's previous highest in the T20 WC final was 157/5 vs Pak in Johannesburg on Sept 24, 2007.

**1** Virat Kohli has become the first Indian batter to post two fifties in the final of T20 World Cups — 77 vs Sri Lanka in Mirpur on April 6, 2014 and 76 vs SA in Bridgetown on June 29, 2024. Gautam Gambhir is the only other Indian to score a fifty in the final — 75 vs Pak on Sept 24, 2007.

**17** Arshdeep Singh, with 17 wickets at 12.64 in 8 matches, and Fazalhaq Farooqi, with 17 at 6.31 in as many matches jointly hold the record for most wickets in a T20 WC.

**72** Runs put on by Kohli and Axar Patel for the 4th wicket, India's highest partnership in the final of the T20 WC, going past the 63 for the 3rd wicket between Gambhir and Yuvraj vs Pakistan on Sept 24, 2007.

—**Stats:** Rajesh Kumar






Congratulations to Bharat cricket team on an outstanding victory! Your hard work, skill, and determination have paid off once again. You've made the entire nation proud. Here's to many more successes ahead! **- Team abhaya**

Things had gone wrong for India after they were reduced to 45-3 in the first Powerplay. Kohli (76 off 59 balls), after the first three boundaries that he hit in the first over, struggled to force the pace in the middle. But he didn't throw his wicket away and held one end up as Axar Patel (47 off 31 balls) played an innings of quality.

At a time when left-arm spinner Maharaj was looking to get on top, Axar took on the slog sweep and attacked the longer boundary, clearing it with ease. Axar and Kohli ran well between the wickets and the partnership of 72 was central to India reaching a score of respectability. Axar was looking for quite a few more, but a moment's lapse of concentration allowed Quinton de Kock to take aim at the stumps and break the stumps at the far end.



# CSR Update Telangana — Regal Rexnord

I am Dr. G. Ramanamma, Principal, SLB TGRS & JC, Vikarabad. On behalf of our institution, we convey our heartfelt for your support and commitment to our cause. Your contribution has made a meaningful difference in the lives of our students. Words cannot express how much your resourses means to us. We are very grateful to Regal Rexnord for sending Sri Anirudha Patil and Vijay Kumar. We can't forget for their lifetime support. Our heartfelt expression of gratitude goes to the abhaya Foundation and Sri Balachandra Swamiji for their help, kindness, guidance, and support from all sides. Swamiji, mentioned that they are nothing in between benefactors and beneficiaries but abhaya is like the thread between a kite and the person flying it. Thank you for being there to lend your hand, and your visit has made an immense impact on our students' minds and hearts. We hope to continue to have your support in the future. The abhaya Foundation is a true embodiment of Mother Teresa's words: "Helping hands are better than praying lips. Thank you Swamiji & abhaya. Our gratitude to Regal Rexnord for their CSR Funds.






Dear Balachandra Garu, Greetings and gratitude! It was a long day in terms of clock but certainly not in terms of learning and efforts. It was an absolutely fascinating day and I will cherish every bit of it. Hats off to you for the selfless service you are performing for the upliftment of the needy and society at large. We are grateful and privileged to be a part of it. Thanks a lot for showing us the ground realities and how our small contribution is helping people. **With gratitude : Aniruddha, Director (Finance) Regal Rexnord, Hyderabad**

## సమాజ సేవ పౌరులుగా గుర్తింపు పొందాలి

- అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర





**శనార్తి తెలంగాణ, వికారాబాద్:** విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని గొప్ప స్థాయికి ఎదిగి సమాజసేవ పౌరులుగా కీర్తి పొందాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర అన్నారు.అభయ ఫౌండేషన్ అలాగే తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన సంగం లక్ష్మీబాయి గురుకుల బాలికల కళాశాల డార్మెటిహాలు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అభయ ఫౌండేషన్ అలాగే దాతలు రీగల్ రీగల్ రెక్స్ నార్డ్ ప్రతినిధులు అనిర్గా పాటిల్, విజయ్ కుమార్ లకు ఘనంగా స్వాగతం పలికారు. అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ మరియు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 35 లక్షలతో నిర్మించిన డార్మెటి హాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాతలు అభయ ఫౌండేషన్ వారు విద్యార్థినిలకు చదువు ప్రాధాన్యతను సమాజ సేవ గురించి ఆసక్తికరంగా వివరించారు. సమాజంలో అత్యవసరం ఉన్న వారికి సేవలు అందించాలని, జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని, దుర్వ్యసనాలకు దూరంగా జీవించాలని తెలియజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డార్మెటిహాలు నిర్మించడం పట్ల తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ, విద్యార్థినిలు, సిబ్బంది అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ రమణమ్మను దాతలు, సొసైటీ వారు అభినందించారు. మరిన్ని సేవాకర కార్యక్రమాలకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కళాశాల ప్రిన్సిపల్ సురభి చైతన్య,పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.





- అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర
- ఎస్ ఎల్ బి లో జూనియర్ కళాశాల డార్మెటరీ హాల్ ప్రారంభం
- దాతలకు ఘన స్వాగతం, అలరించిన ఎస్ఎల్బీ విద్యార్థినిలు

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూలై17(ప్రజాదర్బార్) :**
విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని గొప్ప స్థాయికి ఎదిగి సమాజసేవ పౌరులుగా కీర్తి పొందాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర అన్నారు. అభయ ఫౌండేషన్ అలాగే తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన సంగం లక్ష్మీబాయి గురుకుల బాలికల కళాశాల డార్మెటిహాలు ప్రారంభోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అభయ ఫౌండేషన్ అలాగే దాతలు రీగల్ రీగల్ రెక్స్ నార్డ్ ప్రతినిధులు అనిర్గా పాటిల్, విజయ్ కుమార్ లకు ఘనంగా స్వాగతం పలికారు. అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ మరియు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 35 లక్షలతో నిర్మించిన డార్మెటిహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాతలు అభయ ఫౌండేషన్ వారు విద్యార్థినిలకు చదువు ప్రాధాన్యతను సమాజ సేవ గురించి ఆసక్తికరంగా వివరించారు. సమాజంలో అత్యవసరం ఉన్న వారికి సేవలు అందించాలని, జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని, దుర్వ్యసనాలకు దూరంగా జీవించాలని తెలియజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డార్మెటిహాలు నిర్మించడం పట్ల తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ, విద్యార్థినిలు, సిబ్బంది అభయ ఫౌండేషన్, రీగల్ రెక్స్ నార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ రమణమ్మను దాతలు, సొసైటీ వారు అభినందించారు. మరిన్ని సేవాకర కార్యక్రమాలకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కళాశాల ప్రిన్సిపల్ సురభి చైతన్య, పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



CSR Update Telangana Regal Rexnord

వికారాబాద్ ప్రభుత్వ పాఠశాల లో జరిగిన సేవలు అక్కడి విద్యార్థులను ఉపాధ్యాయులను ఎంతో ఆనంద పరచాయి. వాళ్ళు సొంతంగా రచించి, స్వరపరచి, సంగీతం జత చేసి స్టూడియో లో పాడి వారి హృదయ భావనలను అభయ బృందంతో పంచుకున్నారు. అభయ సంస్థలో వారికి తెలిసిన స్వామి బాలచంద్ర గురించి పాట వ్రాసారు. వాళ్ళ ప్రేమను తలచుకుని వారు సంతోష పడ్డారు. వాళ్ళ కళను చాతుర్యాన్ని మీకు పరిచయం చేసేందుకు వారు పాడిన పాటలను మీతో పంచుకుంటున్నాము. మీరు కూడా వినండి. పాట ఎలా వుందో చెప్పండి. వ్యక్తి పేరు మీదే వ్రాసారు... ఎవరూ వాళ్లకు చెప్పలేదు. వాళ్ళే అన్నీ తెలుసుకుని వ్రాసారు. ఇది కూడా దేవుని అనుగ్రహంగా నే భావిస్తున్నాము సుమా! బాల వాక్కు బ్రహ్మ వాక్కు కదా... గౌరవించాలి అనిపించింది. మరేమీ అనుకోవద్దు.

వ్రాసిన పిల్లలను మరియు టీచర్లను ప్రత్యేకంగా వారి ప్రధానోపాధ్యాయుల ను పిలచి వాళ్ళ చాతుర్యాన్ని ప్రేమతో ప్రశంసించి వారికి హైదరాబాద్ లో ఉన్న బెకనిర్ వాల హోటల్ లో చక్కటి విందు భోజనం ఏర్పాటు చేసి వాళ్లకు ఆనందమిచ్చి పంపించారు అభయ వ్యవస్థాపకులు. - అభయ బృందం.




**Manisha (13) singing...
beautifully rendered... heart wa...**

515 views 1 day ago ...more

https://youtu.be/dju61xNxf3w?feature=shared

# అద్వితీయ అభినందన



### - పాఠశాల విద్యార్థులకు పరవశించే అభినందన
### - గొప్ప విందుతో అభయమిచ్చిన బాలచంద్ర స్వామీజీ
### - మధుర జ్ఞాపకాలతో పొంగిపోయిన ఎస్ఎల్బీ విద్యార్థినిలు, ప్రిన్సిపల్

"ప్రతి విద్యార్థులో ఓ ప్రత్యేకత దాగి ఉంటుంది. అది గొప్ప స్థాయికి ఎదగనిస్తుంది" అన్న జీవిత సత్యాలతో నూతన పాఠాలు నేర్పారు స్వామి బాలచంద్ర. అభయ ఫౌండేషన్ ద్వారా వికారాబాద్ లోని సంఘం లక్ష్మీబాయి గురుకుల బాలికల పాఠశాల & కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని మనిషా రాసిన:

"సమాజ సేవలు చేసే స్వామివారు- సమస్యలు తీర్చేటి మంచివారు... భళిరే భళిరే భళిరే బాలచంద్ర సాహోరే... అభయ ఫౌండేషన్ తో వచ్చినారు అతిథులే"

అంటూ పాడిన పాటలో ఉన్న నైపుణ్యతకు సృజనాత్మకతకు ముగ్ధులైన బలచంద్ర స్వామి, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా అభినందించేందుకు VIP విందు ను ఏర్పాటు చేయడం ఓ చారిత్రాత్మక ఘట్టంగా చెప్పకోవచ్చు. అది SLB విద్యార్థులకు దక్కడం ప్రిన్సిపాల్, రమణమ్మ, పిల్లలకు సహకరించిన తెలుగు పండిట్ అంజలప్పతో పాటు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు అదృష్టంగా అభివర్ణించారు.

హైదరాబాదులోని బంజారాహిల్స్ సాక్షి కార్యాలయం సమీపంలోని "బికనీర్ వాలా" హోటల్లో, బాల రచయిత్రి, మనీషా, గాయని: నితీష, సహకార గాన బృందం: పల్లవి, ఐశ్వర్య, రిషిత లను అభినందించేలా అభయ పౌండేషన్ బాలచంద్ర స్వామీజీ గారు ప్రత్యేక విందును ఏర్పాటు చేసి వారి భవిష్యత్తు మెట్లు నిర్మాణమయ్యేలా ముచ్చటించారు. అంతకుముందే స్వామీజీ కి పుష్పగుచ్ఛంతో అభినందన ధన్యవాదాలు అందజేశారు. ఒక పాట వెనుక ఉన్న ఆలోచన, భావన, విషయ అవగాహన, సంగీత జ్ఞానం, గాన పరిజ్ఞానం, ప్రదర్శించే ధైర్యం, ఇలా అన్ని పాఠశాలకు చెందిన ఒకే విద్యార్థినిలో ఉండటం అరుదైన విశేషంగా భావించిన స్వామీజీ తమ ప్రేమను చిన్నారులకు పంచారు. వారి అభినందన ప్రశంసల పర్వంలో మునిగి తేలిన విద్యార్థులు ఇది కలయా? నిజమా? అని ఆశ్చర్య పోయారు.

జీవిత సత్యాలను పాఠాలుగా మాటలతో నేర్పారు.
అందులో స్వామీజీ చెప్పిన కొన్ని.
ఆకలి మనదవ్వాలి
అన్నం మనదవ్వాలి
ఆలోచన మనదవ్వాలి
అభిప్రాయం మనదవ్వాలి
ఆచరణ మనదవ్వాలి
ఆదర్శం మనదవ్వాలి
అధికారం మనదవ్వాలి అప్పుడే
అమ్మానాన్నల కలలు పండుతాయి
అనుగ్రహాన్ని దేవుడు వర్షిస్తాడు

పిల్లల తో ముచ్చటిస్తూ...వారికి మంచిని బోధిస్తూ గోరుముద్దల విందును ఆరగింపజేశారు. పాఠశాల నుంచే పసిడి రంగుల కలలు ప్రాణం పోసుకుంటాయని వాటిని నిర్మాణాత్మకంగా ఉపాధ్యాయులతో పేర్చుకోవాలని, నేర్చుకోవాలని ప్రేరేపించారు. భోజనశాలలో ఉన్న సుమారు 55 రకాల ఆహార పదార్థాలను పరిచయం చేస్తూ, వాటి రుచులను నాలుకలకు అందించి, గడిపిన సమయం తీపి జ్ఞాపకముగా మిగిలేలా 24 జూలై 2024 బుధవారం పిల్లలందరినీ స్వామీజీ అభినందించారు. అనంతరం తీపి జ్ఞాపకాలుగా చిన్నారులందరితో ఫోటోలు దిగడం మంచి అనుభూతిని అందించింది. ఈ అరుదైన వీఐపీ విందులో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ, పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు అంజలప్ప, PET కళావతి, SMC సభ్యుడు రత్నం ఉన్నారు. - Dr G రమణమ్మ, SLB TGRSJC, వికారాబాద్







## Foundation stone for Library at TSRS&JC, Enkuru

abhaya Foundation Balachandra Guruji along with the Prinicipal, TGRS & JC (B), Lingampally has reached the TSRS & JC (B) Enkuru at 4.00 PM on 13th July, 2024. The Principal, Staff and the Bharat Scouts Students have welcomed Guruji with Guard of Honour. He later visited the Library site.

Balachandra guruji interacted with the students as he wanted to know what the children like the most and what they don't like. Children gave their feedback on the campus saying, they have congested dining hall, insufficient dormitory, no sick room, no library, no toilets in school premises and the education is very good. Further all the children unanimously said that the food supplied in the hostel is very good. Guruji was very happy about it and immediately called the head cook and gave a cash prize of RS. 5000/-

Guruji sang a patriotic song which was very much motivating. The session was closed with the National Anthem. Later Guruji saw the condition of dormitory, toilets, water tanks and dining hall and gave few suggestions.

14th July 2024 Guruji arrived at the campus at 11.00AM and had a meeting with the Staff and Alumni regarding funds and library...also what priority is for the students. Bhoomi Puja was offered at 12.30 PM. Guruji spoke on importance of the library and appealed to pool books for the same on special occasions. He emphasized that library is nothing but a temple where one reads books.

We are very much delighted to share that all the students felt very happy with his motivational class sir. They are also happy with his patriotic songs. Parents and alumni are also very happy. His last speech before getting into the car was very motivating and inspiring. Many parents approached us and asked about Guruji. No words could possibly express how happy and thankful we are. Our students are really privileged to listen to his motivational and patriotic speech. From the bottom of our heart we express our heartfelt gratitude for granting Regal Rexnord CSR Funds to the tune of Rs.8,00,000/- and Alumni pooled another Rs.5,00,000/-. We are committed to dedicate the Temple of Books on 2nd Oct 2024. **- Srinivas Reddy, Principal, TGRS&JC, Enkuru, Khammam, Telangana**





# అపూర్వ కలయిక

### ఏన్కూరులో రూ.12 లక్షలతో గ్రంథాలయానికి భూమిపూజ

ఏన్కూరు, న్యూస్‌టుడే: స్థానిక తెలంగాణ గురుకుల విద్యాలయంలో అభయ ఫౌండేషన్, అల్యూమిని పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. రూ.12 లక్షలతో నిర్మిస్తున్న భవనానికి ఫౌండేషన్ ఛైర్మన్ బాలచందర్, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పూజతో పనులు ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి కొన్నాళ్లుగా దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సహకరిస్తున్నారు. పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. తాజాగా విద్యార్థుల్లో పుస్తక పఠనం, మేధాశక్తి పెంచాలనే లక్ష్యంతో గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. శంకుస్థాపనకు ముందు పూర్వ విద్యార్థులు సరస్వతీదేవి విగ్రహం వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు టి. శ్రీనివాసరెడ్డి, అల్యూమిని అసోసియేషన్ బాధ్యులు బి.గిరిబాబు, సీహెచ్ భీక్షం, ఎ.కృష్ణ, ఎం.జోగారావు, కనగ నాగయ్య, విశ్రాంత సూపరింటెండెంట్ కొడుమూరి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఫౌండేషన్ ఛైర్మన్ బాలరాజు, పూర్వ విద్యార్థులు

# CSR Update Telangana — Regal Rexnord
























## Regal Rexnord Steam Boilers dedicated at TSRS&JC, Lingampally:

ప్రారంభోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అభయను విద్యార్థులు మరియు మేము ఖచ్చితంగా గుర్తుంచుకుంటాము. అన్నం ఉడికే మిషన్లు లేనప్పుడు 650 మందికి అన్నం, పప్పు, ఇడ్లి లాంటివి వండాలంటే సుమారు 6 నుండి 8 గంటల సమయం పట్టేది. అంతే కాక అన్నము ముద్దగా, మెత్తగా, కొన్నిసార్లు పలుకుగా అయ్యేది. పిల్లలు అందరూ అప్పడు సగం కడుపు నింపుకునే వాళ్ళు సగం ఆకలితో బాధపడే వాళ్ళు కూడా. ఇక ఆ రోజు పాఠాలు వినడానికి గాని, చదవడానికి గాని సరైన ఆసక్తి చూపించ లేకపోయేవారు. ఇప్పడు ఇక అలాంటి బాధ లేదు. ధన్యవాదములు గురువు గారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్న ఈ రోజుల్లో కూడా మీరు చేస్తున్న సేవలు నిజంగా ఆశ్చర్య పరుస్తాయి. ప్రభుత్వం చేయాల్సిన పనులు, వారు సరిగా పట్టించు కోనప్పడు... మీరు లింగంపల్లి పాఠశాలకు సహాయాన్ని అందించారు. మీ సహాయం విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని తీసుకొస్తుందని ఆశిస్తున్నాను. పిల్లలు తినేటప్పడు ప్రతిరోజు అభయను ఖచ్చితంగా గుర్తు చేసుకుంటారు. పిల్లలు మీరు చేసిన మంచి పనులను గుర్తిస్తున్నారు. అందులో మరుగు దొడ్లు, పంఖాలు, కుళాయిలు, గదులకు పోయిన సిమెంట్ రేకుల స్థానంలో ఇనుప రేకులు మార్పించడం, తలుపులు, కిటికీలు బాగు చేయించడం, పాఠశాల వాయిద్య బృందానికి ఏక రూప వస్త్రాలు ఇవ్వడం, ఇప్పడు రైస్ బాయిలర్లను ఇచ్చి సహాయం చేయటం అన్నీ అన్నింటిని గమనిస్తున్నారు. సుమారు పాతిక లక్షల రూపాయల నిధులతో పాఠశాల రూపు రేఖలు మార్చారు. అభయ వచ్చిన తరవాత ఎన్నో సంస్థలు మరియు వ్యక్తులు మాకు చేయూత అందించారు. సమాజానికి మంచి చేయాలన్న మీ ఆదర్శ భావాలు చూసిన విద్యార్థులు కూడా పెద్దయ్యాక సమాజానికి ఎంతో కొంత సేవ చేస్తారని, మీ ఆదర్శభావలను ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాను. మా తరపున మరియు విద్యార్థుల తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను. - రజనీ, అధ్యాపకురాలు, TSRS &JC, లింగంపల్లి, సంగారెడ్డి, తెలంగాణ






## అభయ సాధికారిత కేంద్రం(టైలరింగ్), కానాజిగూడ, తెలంగాణ

జూలై 10వ తేదీన కొత్త బ్యాచ్ మొదలు పెట్టాము. మొదట మిషన్ తొక్కడం, హెమింగ్, ఉక్సులు, కాజాలు, బటన్స్, ప్రెస్ బటన్స్, చక్కటి లైన్స్, క్రాస్ లైన్స్, లాంగోట, డ్రాయర్, బనియన్, కుచ్చుల ఫ్రాక్, బెలూన్ ఫ్రాక్, అమ్రెళ్ల ఫ్రాక్, ఎలాస్టిక్ ఫ్రాక్, రికార్డ్ సైజ్ కుట్టి చూపించాను సార్. అందరూ చక్కగా నేర్చుకోవడం జరుగుతుంది. కృష్ణ వేణి మేడం, బాలచంద్ర సార్ వచ్చి మధ్య మధ్యలో వచ్చి తరగతులను పర్య వేక్షించడం, మంచి మాటలు చెప్పడం జరుగుతుంది. ధన్యవాదాలు. - శ్రీలత, టీచర్, కానాజిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ














# Review meeting of Rural Women Trainees at abhaya Home

100 rural women trainees from Chowtuppal, Patangi, and Ibrahimapatnam, gathered at abhaya Home of Happiness, Ibrahimapatnam on 7th July 2024. abhaya Teachers along with Bhavita Campaigners Mallika and Laxmi graced the event as 25 Rural Women gathered for 45 Days Free Beautician Course at abhaya Home. Founder was personally overseen the arrangements for the event. The coordinator Manga and other Teachers spoke about the training course, its duration, benefits, their experience and Lakshmi Mallika raised awareness about women's safety. Teachers and a few students also shared their experiences. Travancore Ayurveda Team visited the gathering and briefed about Job opportunities for therapists.

The founder then took charge, electrifying the atmosphere with his heartfelt talk. He enlightened the attendees about household earning and expenses, managing home economics, and gearing up for life with essential life and livelihood skills. He expressed concern for the daily travel expenses of the 25 new young trainees coming from their villages

Everyone was pleased to see the ashram and the facilities provided by abhaya Home for the abandoned. As it was Bonam festival, famously celebrated in Telangana, the founder narrated the real significance of the festival. He treated everyone as Mother Shakti, offering food (Bonam/Bhojanam) and gifts in the form of beautician kits. The event concluded with a heartfelt thanks to abhaya for the opportunity to live more beautifully. **-Team abhaya**






## అభయ సాధికార (బ్యూటిషియన్) కేంద్రం, అభయ ఆనంద నిలయం, ఇబ్రహీంపట్నం, తెలంగాణ

25 మంది గ్రామీణ ప్రాంతాల యువతులతో బ్యూటిషియన్ తరగతులు జులై 7న ఆదివారం నాడు మొదలయ్యాయి. రీగల్ రెక్స్ నోర్డ్ వారి ఆర్థిక సాయంతో చవకగా అందరికీ బ్యూటిషియన్ కిట్లు ఇవ్వడం జరిగింది.

మొదటి సారి యువతులు సుమారు 10 నుండి 40 కిలోమీటర్లు దూరం లో ఉన్న వివిధ గ్రామాల నుండి ప్రయాణం చేసి, ఇబ్రహీంపట్నం నుండి ఆటో మాట్లాడుకుని అభయ ప్రాంగణానికి చేరుకుంటున్నారు. వారి తపన శ్రద్ధ కు సలాం చేయాలి. అలాగే టీచర్లము మేము కూడా ప్రయాణం చేసి వస్తున్నాము. ఆనంద నిలయం లో వాతావరణ చాలా ఆహ్లాదంగా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వున్నది అని అందరం చాలా సంతోష పడ్డాము.

తరగతిలో ఇప్పటిదాకా గత 20 రోజుల నుండి ఐబ్రోస్, పెడిక్యూర్, మేనిక్యూర్ ఫేషియల్స్ ,వ్యాక్సిన్ నేర్పించడం జరిగింది. ప్రతిరోజు ఒక గంట ఐబ్రోస్ ప్రాక్టీస్ చేసిన తర్వాత తరగతులు మొదలు పెడతాము. జూలై 16 వరకు నేను శిక్షణ ఇచ్చాను. ఆ తరువాత జూలై 17 నుంచి అరుణ మేడం తీసుకుంటున్నారు.

బ్యూటిషియన్ తరగతుల శిక్షణ ఇవ్వడంతో పాటు మేము నేర్చుకున్న కొన్ని చక్కని విషయాలు మీతో పంచుకునే ప్రయత్నం చేస్తున్నాము. అభయ భవిత కార్యక్రమంలో భాగంగా లక్ష్మి మరియు శివ మల్లిక గారు, అమ్మాయిలు సమాజం లో ఎలా అప్రమత్తంగా ఉండాలో చెప్పారు. రూబీన మేడం ట్రావెన్కోర్ ఆయుర్వేద లో పంచకర్మ చేయడం గురించి, అందులో ఉద్యోగ అవకాశాల గురించి చెప్పారు.

అభయ ఫౌండేషన్ లాంటి సంస్థ గురించి ఇప్పటి దాకా నేనెప్పడు వినలేదు, చూడలేదు. ఇక్కడ విధి విధానాలు, క్రమశిక్షణ, గురువు గారు చెప్పే మంచి విషయాలు, నేర్పించే మంచి అలవాట్లు, ప్రవర్తన, సేవ కార్యక్రమాలు, ఆహ్లాద కరమైన వాతావరణం అన్ని నాకే కాదు కేంద్రానికి వస్తున్న యువతులు అందరికీ బాగా నచ్చాయి. నాలాంటి ఎందరో మహిళలకి అభయ సంస్థ ఎంతో చేదోడు వాదోడుగా ఉంటుంది అన్నది నాకు అర్థం అయింది. ఈ అభయ ఫౌండేషన్ అందరికీ ఎంతో చేయూతని అందిస్తుంది అలాంటి అభయ సంస్థలో నేను కూడా ఉండడం నాకు గర్వంగా వుంది. నాకు ఇలాంటి అమూల్యమైన అవకాశం ఇచ్చిన బాలచంద్ర గురువు గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞత లు తెలుపుకుంటున్నాను. - సంధ్య, టీచర్, ఇబ్రాహీం పట్నం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## అభయ మహిళా సాధికారత కార్యక్రమాలు కరీంనగర్, తెలంగాణ

ఇరుకుల్ల గ్రామం నందు జూన్ 30వ తేదిన, 43 నిరుపేద గ్రామీణ మహిళలతో కుట్టు శిక్షణ తరగతులను ప్రారంభం చేశాము. 36 మంది మహిళలకు టూల్ కిట్లు ఇవ్వడంతో వారు చాల సంతోష పడ్డారు. ఇప్పటికి బేసిక్ తరగతులు మాత్రమే ముగిశాయి. అభయ చేస్తున్న సేవలను చూసి, తరగతులు చాలా బాగా కొనసాగుతున్నాయి అని ప్రేరణ చెంది,శిక్షణ పొందుతున్న ప్రతీ మహిళకి పురమల్ల శ్రీనివాస్ గారు ఉచితంగా యూనిఫాం చీరలు ఇచ్చారు.
నాకంటూ పేరు వచ్చింది అంటే, అది కేవలం అభయ ఇచ్చిన ఆస్తిగా భావిస్తున్నాను. దాదాపు జిల్లా మొత్తం నన్ను అభయ అరుణ ప్రభంజన్ అని పిలుస్తారు. నాకు ఇంతకు ముందు మా గ్రామంలో 20 కుటుంబాల వారు కూడా పరిచయం లేరు. కాని అభయలో ఉద్యోగం చేయడం వల్ల, వందలమందితో పరిచయం జరిగింది. అభయ నుండి మేము ఏది నేర్చుకున్న అది ఒక వరం లా భావిస్తాను.

అలాగే గర్రెపల్లి గ్రామంలో 15 మంది అభ్యర్థులకు 15 రోజుల పాటు ఉచిత మెహంది శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ లు అంద జేయడము జరిగింది.

జూలై 1వ తేది నుండి ఇరుకుల్ల గ్రామంలో, రీగల్ రెక్స్ నార్డ్ ఆర్థిక సాయంతో అభయ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు తరగతులు ప్రారంభమై ఇప్పటికి ఒక నెల అవుతున్నది. కుట్టు తరగతులలో బేసిక్ నుండి లంగా జాకిట్ల వరకు నేరిపించాము. బాలచంద్ర సార్ మాకోసం శ్రమ తీసుకొని చాల దూరం నుండి వచ్చి ఇరుకుల్ల గ్రామం లో వున్న మాకు మంచి మాటలు చెప్పి, మా జీవితాలను మెరుగు పరిచే విషయాలను, నైపుణ్యాలను భోధన చేసి 40 మందికి టూల్ కిట్స్ ఇచ్చి ఆనందం పంచి వెళ్లారు. మాకు ఇలా చెప్పే వారు ఎవరు వున్నారు అని, మేము అదృష్ట వంతులమని సంతసించినాము. అందరూ చాలా శ్రద్ధగా కుట్టడం నేర్చుకుంటున్నారు. మాకు ఇలాంటి సదవకాశం ఇచ్చినందుకు కృష్ణ వేణి మేడంకి, బాలచంద్ర స్వామి గారికి మరియు సంస్థ పెద్దలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. - అరుణ ప్రభంజన్, కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్.











With support of CSR Funds to the tune of Rs 22,00,000/- granted by IVC & Amazon and Rs.15,00,000/- pooled by TREIS & Parents...Library Block & Living Block measuring 15000 Sq Ft is built. The same will be benefiting 600+ Girl Students of the institution. We will also be gifting 1000 books collected by Amazon Team on this occasion. If you have any books that can be gifted to such Govt Schools may please be delivered to abhaya Team. - **Team abhaya**

Thank you abhaya for your support to the Library Construction. We are delighted to announce that our new library, fondly referred to as the "Temple of Books" will come to use from this academic year, i.e. 2024-25

This project, covering nearly 2200 sqft, was made possible through the generous support of abhaya and TREIS with CSR Funds granted by IVC and Amazon amounting to Rs.30 lakhs, have significantly boosted our school's infrastructural development.


This remarkable contribution has inspired our students to excel in their studies. Parents have also expressed their appreciation for the dedication of passionate leaders like Swamy Balachandra, who has invested valuable time in various developmental activities. These include literary works such as Compass, Vimukham, and Bharath Darshan, as well as motivational speeches and initiatives focused on women's and girl child safety through programs like abhaya Bhavitha.


The newly constructed library will be a vital resource for our talented students, aiding their preparation for competitive exams and providing access to additional reading materials to enhance their subject knowledge and develop strong reading habits.

Thank you, abhaya Foundation, for giving all our students the opportunity to experience the joy of reading. **- Suhasini, Principal, TSRS&JC, Yedapally, Bodhan, Nizamabad, TS**

https://youtu.be/eO5qZ9kx7ek?feature=shared



















# @simplify

BEYOND THE VMS




## అభయ సాధికారత కేంద్రం (టైలరింగ్), పంతంగి, నల్గొండ, తెలంగాణ

పంతంగి గ్రామంలో జరుగుతున్న టైలరింగ్ తరగతులలో, జూన్ 22 నుండి ఇప్పటివరకు నేను ఫ్రాక్స్ మరియు పంజాబీ కి సంబంధించిన వివిధ రకాల మోడల్స్ ని నేర్పాను. నార్మల్ కుచ్చుల ఫ్రాక్, బెలూన్ ఫ్రాక్, అంబ్రెల్లా ఫ్రాక్, సెట్స్ ఫ్రాక్, లాంగ్ ఫ్రాక్స్ తరువాత పంజాబీ డ్రెస్ టాప్, లూజ్ ప్యాంట్, అంబ్రెల్లా టాప్, చూడీ ప్యాంట్, కాలర్ టాప్, పాటియాలా ప్యాంట్ చూపించాను.

జూలై 7 వ తేదీ ఆదివారం, అభయ హోమ్ లో ప్రారంభించిన కొత్త బ్యూటిషియన్ బ్యాచ్ ప్రారంభోత్సవానికి వెళ్ళాము. అభయ భవిత లో భాగంగా మహిళా సంరక్షణ గురించి, ఆయుర్వేద పంచకర్మ థెరపిస్ట్ ఆయుర్వేద శిక్షణ గురించి చెప్పడం జరిగింది. చాలా మంచి విషయాలను నేర్చుకొని తిరిగి వచ్చాము. ధన్యవాదములు. - లావణ్య, టీచర్, పంతంగి

## అభయ సాధికారత (బ్యూటిషియన్) కేంద్రం, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి జిల్లా

జూన్ 22 నుంచి జులై 25 తారీకు వరకు జరిగిన తరగతుల్లో వివిధ రకాల నైపుణ్యాలను నేర్పించాను. ఫేషియల్, మెనిక్యూర్, పెడిక్యూర్, హెడ్ మసాజ్, స్టెప్ కట్, బేబీ కట్, లేయెర్కట్, కొన్ని ఇతర హెయిర్ స్టైల్స్, బ్రైడల్ మేకప్, చీర కట్టు, చీర తో హాఫ్ శారీ కట్టడం, హెయిర్ బ్లోయింగ్, హెయిర్ స్ట్రెయిటనింగ్, చర్మానికి సంబంధించిన విషయాలు, నైల్ ఆర్ట్, హెన్నా పెట్టడం వంటి విషయాలను నేర్పించాను. జులై 22 వ తారికున 45 రోజులు అయిపోతాయి. నేను 3 రోజులు సెలవు తీసుకున్న కారణంగా, 25 వరకు తరగతులను పొడిగించాను. జూలై 25 వ రోజున ఇబ్రహీంపట్నమ్ లో అభయ ఆనంద నిలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో శిక్షణ విజయవంతంగా ముగించిన 20 మంది మహిళలకు ధ్రువ పత్రాలు మరియు బ్యూటీ కిట్లు స్వామి బాలచంద్ర సమక్షంలో SPIN & SICCORS నిర్వాహకులు పంపిణీ చేయడం జరిగింది. ఆయా సంస్థలలో వున్న ఉద్యోగ అవకాశాలు వారు వివరించి అందరినీ ఉద్యోగ ప్రయత్నం చేయచ్చని చెప్పారు. కొద్ది మందికి అవకాశం ఇచ్చిన విషయం కూడా చెప్పారు. సుమారు 75 మంది సౌందర్య శిక్షణ పొందిన గ్రామీణ మహిళలు పాల్గొన్న ఈ సమావేశం అందరికీ ఉత్సాహం అందించింది.

- మహేశ్వరి, టీచర్, చౌట్టుప్పల్, యాదాద్రి జిల్ల



**abhaya FOUNDATION**

with the support of CSR Funds granted by

**Valens Molecules Pvt Ltd**

VALENS MOLECULES

## WOMEN EMPOWERMENT INITIATIVES

### *Free Tailoring Classes @ Kucharam*

www.abhayafoundation.org






# అభయ సాధికారత కేంద్రం (టైలరింగ్), కూచారం, మెదక్

ఈనెల కూచరం గ్రామం నందు ౨వ నెల టైలరింగ్ తరగతులు కొనసాగుతున్నాయి. మన అభయ సంస్థ వ్యవస్థాపకులు బాల చంద్ర గురువు గారు వచ్చి కుట్టినవి పరీక్షించి ఇంకా ఒక గంట సాధనను పెంచమన్నారు. విద్యార్థులకు ఏక రూప వస్త్రాలు వున్నందున విద్యార్థులు అందరూ ఐకమత్యంగా నేర్చుకోవడం మొదలు పెట్టారు. రికార్డు సైజు దుస్తులు కూడా కుట్టించడం మొదలు పెట్టాము. ఇక్కడకి కేవలం కుచారమ్ కు చెందిన వాళ్ళే కాక చుట్టు ప్రక్కన గ్రామీణ మహిళలు కూడా వచ్చి నేర్చుకుంటున్నారు. ఇంతటి మహత్కార్యములో నన్ను కూడా ఒక పనిముట్టుగా ఉపయోగించు కుంటున్నందుకు నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

గురువు గారు కూచారం కేంద్రానికి విచ్చేసారు. ఎన్నో మంచి విషయాలు చెప్పారు. స్థానిక గ్రామ పంచాయతీ సభ్యులు గురువు గారిని చూడటానికి వచ్చి వారు చెప్తున్న విషయాలు విని ఎంతో స్ఫూర్తి పొందారు. ఇలాంటి సంస్థలు ఎప్పుడు గ్రామానికి ముందెన్నడూ రాలేదని చెప్పి కృతజ్ఞతలు చెప్పారు. టైలరింగ్, డ్రైవింగ్, సౌందర్య శిక్షణ తదితర ఉపాధి అవకాశాలను ఉచితంగా కల్పిస్తున్న అభయ సంస్థకు అందరూ ఋణపడి ఉండాలని చెప్పారు.

గురువు గారు ఎంతో సమయం వెచ్చించి కేంద్రాన్ని పరిశీలించి, స్వచ్ఛత, శుభ్రత, నిబద్ధత గురించి వివరించి అందరికీ మార్గదర్శనం చేసారు. కుటుంబ ఆదాయం మరియు ఖర్చులకు సంబంధించిన పాఠం బోధించారు. మహిళలు అందరూ కూడా ఇంట్లో పెద్ద వాళ్ళ సంపాదనతో పాటుగా నేర్చుకున్న కుట్టు శిక్షణతో తామెలా సంపాదించాలి, ఎలా ఖర్చులు తగ్గించాలి అని వివరించారు. నేర్చుకున్న మిషన్ ఇంట్లో వుందంటే ATM లాగా పనిచేస్తుంది అంటే ఏ సమయం లో నైనా సంపాదించే సత్తా అభయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అందిస్తుందని చెప్పినప్పుడు, మహిళలు అందరూ ఇలాంటి అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇప్పటి దాకా గ్రామంలో ఇలాంటి శిక్షణలు ఎవరు ఇవ్వలేదు... ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు అని చాలా గొప్పగా గురువు గారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. నాకు చాలా ధైర్యం ఇచ్చారు, ఇంటి నుండి బయటకు రాగలిగే అవకాశం మాత్రమే కాక వందలాది మందికి సేవలు చేసుకునే భాగ్యాన్ని అభయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు బాలచంద్ర గురూజీ అందించినందుకు వందనాలు. - అనిత, టీచర్, కూచారమ్, మెదక్ జిల్లా.









Travancore
ayurveda
Royal | Authentic | Heritage
An Ayurvedic Detox Retreat

Nice meeting Swamiji and abhaya foundation is doing great things. I am happy that we are also a part of the abhaya. Thank you for giving opportunity for people to teach and give jobs and spread happiness to all.

I will start reading Compass book from today onwards.
Thank you for gifting the book.


I hope my talk was clear and people understood what we are - Mubeena, Travancore Ayurveda, Hyderabad









Travancore
ayurveda
Royal | Authentic | Heritage
An Ayurvedic Detox Retreat

# CSR Update Karnataka Regal Rexnord




## Project Surdas - abhaya to support Spacefelt

Thank you for your support and for being part of initiating the discussions to incorporate Spacefelt at NAB Karnataka. As suggested by Swami Balachandra , we would like to title this project 'Project Surdas.'

As per our discussion today, there will be three parties involved:
1. NAB Karnataka as the implementing body,
2. Grailmaker Innovations through Spacefelt as the incorporation body,
3. Abhaya Foundation as the funding body.

To formalize our discussions, It is required to create an agreement. In this regard, if NAB Karnataka obtains the necessary approvals, please share the organization details to be included in the agreement and any clauses you would like to add.We will also share the required details from our end for the agreement As requested by Swamiji, we aim to inaugurate this project on September 5th, Teacher's Day. **Thanks and regards, Aishwarya, USA.**

Team abhaya will be supporting Spacefelt startup by Aishwarya to provide the solution to NAB, Karnataka. If it's installed, hundreds of blind will get to know as to how the technology can guide them in life. Please watch this video.

https://www.youtube.com/watch?v=uATA_Eow2Cs

# CSR Update Tamilnadu Regal Rexnord

We thank U Seed Trust for identifying the need and connecting it to abhaya...we also thank our NGO Partner NDSO & J Prabhakar at TN for continuous work in association with abhaya.



120 High School Students who are having no parents / single parent being gifted 1200 note books in Perambaluru Dist, TN through USeedTrust

At Thekkuteru and Ayyangaadu, Perambaluru Dist, Tamil Nadu USeedTrust identified 120 kids and approached abhaya Foundation through NDSO with an appeal to provide them note books.

Considering their situation Team abhaya provided note books worth Rs.37,200/- to be given for 120 students who were identified as parent less, studying at Government High schools of Perambadur district often supported by Mr. Karinathan for their education. abhaya assured supporting poor meritorious students for higher studies.**- Team abhaya**




## abhaya Hunt the Summer @Telangana

మా హ్యూమానిటీ టీం నుండి నేను రంజాన్ కలిసి కర్మన్ ఘాట్, చంపాపేట్ హైవే రోడ్లపై మండుటెండల్లో, చిరు వ్యాపారాలు, అంటే పండ్లు, తాటిముంజలు కానీ ఇతర వ్యపారాలు చేసే వారికీ గొడుగులు పంచడం జరిగింది. మేము ఇలా హంట్ ది సమ్మర్ కార్యక్రమంలో గత 13 సం.ల నుండి పాలుపంచు కుంటున్నాము. అభయ ఇచ్చే గొడుగులను చూసి వాళ్ళు చాల సంతోషించారు ఇది ఎండాకాలం మరియు వర్షాకాలం లో ఉపయోగ పడుతుంది అని వారు చెప్పారు. గొడుగులు నాణ్యత కూడా చాల బాగుంది అని వారు చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన అభయ ఫౌండేషన్ కి మా హ్యూమానిటీ టీం నుండి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము - మల్లికార్జున, కోర్డినేటర్, అభయ ఫౌండేషన్, హైదరాబాద్.





## abhaya Hunt the Summer @Andhrapradesh

We are very happy to have 120 Super 60 Students of abhaya Niswartha, happily took part in abhaya Hunt the Summer 2024 and served 100s of deserving people on the road side in their villages. These students were motivated by Swamy Balachandra during their Super 60 Course at abhaya CCL Empowerment Campus. The beneficiaries spread across Anantapuram & Sri Sathya Sai Districts. We are sure such a serving attitude will give them the best in life.- Team abhaya






Dear Balachandra sir,
Thanks for your unrelenting effort to make life better for the needy. May Almighty God reward you. A verse in Quran, says:whoever submits his whole self to God and is a doer of good he will get reward with his Lord; on such shall be no fear, nor shall they greive.
Verse 2:112

**MD HABEEB, USA**




# Livelihood skills without life skills kill the earnings

నమస్తే గురూజీ! నా పేరు విజయభాస్కర్, abhaya Driving School లో ప్రతి రోజూ యోగ, స్వచ్ఛత, కర్మయోగ, వంట, ప్రార్థన, కార్ నడపడం, సమయ పాలన, దైనందిని, మర్యాదగా మాట్లాడటము నేర్చుకున్నాం. మంచిని తక్షణమే చేయాలి...చెడును చేయకుండా వాయిదా వేయాలి అన్న విషయం నిజంగా మాకు మంత్రమే. చెడు వ్యసనాలకు దూరంగా నిజాయతీగా బ్రతకాలన్నది ఇక్కడే నేర్చుకున్నాం. అభయ సంస్థకు వచ్చిన తర్వాత మాలో మార్పు వచ్చింది. గురువు గారూ! మీరు, సేవ, జీవితం, విలువలు, ఆర్థిక స్వాతంత్ర్యం విషయాలను మాకు ప్రసాదంగా అందచేసారు. మూర్తి, భార్గవ్, గిరీష్ ఎన్నో విషయాలు నేర్పించారు. డ్రైవరుగా ఆర్థికంగా స్థిర పడడానికి ఉపయోగ పడతాయని నమ్ముతున్నాం.

Life skills are essential for enhancing livelihood skills in maximising earning capacity. Communication, problem-solving, time management, discipline and financial literacy complement livelihood skills, making individuals more effective in their careers and better equipped to navigate challenges in the workplace. - Balachandra



12 Rural Youth successfully completed their Driving Course at abhaya CCL Campus, Rotarypuram, Anantapuram, AP

This brief video is created by the students of abhaya Motor Driving School, abhaya CCL Empowerment Campus, Rotarypuram, Anantapuram, AP lead by Sai. Very well done video. Very happy about their learning skills both Livelihood & Life. We hope, many more youth who are unemployed will get benefited in such a way. Please subscribe to abhayaHeart YouTube Channel...Watch, Like, Share & Comment - Team abhaya

( https://youtu.be/UadK8H63xh0?si=uh1aksv5-dylcHb0 )




## అభయ మహిళా సాధికారత కేంద్రం (టైలరింగ్) గర్రెపెల్లి, కరీంనగర్, తెలంగాణ

అభయ సంస్థ ఆధ్వర్యంలో, అమెరికా SEED సంస్థ వారి ఆర్థిక సహకారంతో పెద్ద పల్లి జిల్లా, గర్రెపెల్లి గ్రామంలో మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ స్వప్న టీచర్ ద్వారా ఇవ్వడం జరిగింది. 34 మంది అభ్యర్థులకు కుట్టు మిషన్లు, సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమం పెద్ద పెల్లి MLA శ్రీ చింతకుంట విజయరమణ రావు గారు, గ్రామ పంచాయతీ పెద్దల సమక్షంలో మరియు అభయ సంస్థాపకులు స్వామి బాలచంద్ర సమక్షం లో జూన్ 30వ తారీఖున కన్నుల పండువగా జరిగింది. మహిళలకు జీవనోపాధి మార్గము చూపే అద్భుతమైన శిక్షణ ఇది. మేము ఊహించిన దాని కన్న గ్రామీణ మహిళలు అందరూ చాలా బాగా కుట్టు నేర్చుకున్నారు.

ఇప్పటి వరకు కరీంనగర్ జిల్లాలోని 9 గ్రామాల్లో, 350 మహిళలకు పైగా కుట్టు శిక్షణ తో పాటు కుట్టు మిషన్లు అభయ సంస్థ అందజేసింది. వారు తమ కుటుంబాలకు ఈ శిక్షణ ద్వారా ఆసరాగా ఉండటం ఒక వరంగా భావిస్తున్నారు. - ఏ. స్వప్న పరమేశ్వర్, టీచర్, గర్రెపెల్లి గ్రామం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ



# NGO Update

కోగటం గ్రామంలో, GSPV ట్రస్టు ఏర్పాటు చేసిన సార్వజనిక వైద్య కేంద్రం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉచితముగా ప్రాథమిక వైద్య సహాయాన్ని అందిస్తున్నారు.

ఈ జూలై నెలలో ప్రతిరోజూ ఓపీ ద్వారా 400 మంది గ్రామస్తులకు వైద్య సహాయాన్ని అందించడం జరిగింది. జూలై 7న ప్రొద్దుటూరులో హోలిస్టిక్ హాస్పిటల్ వారు GSPV TRUST నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్. చ్యవన్ త్రిశూల్ (జనరల్ మెడిసిన్ MD), డాక్టర్. నవీద్ అహమ్మద్ హృద్రోగ చికిత్స ప్రవీణులు (DM) 34 మంది బీపీ రోగులకు చాతి పట్టి (ECG) పరీక్ష చేసి చికిత్స చేసారు.

జూలై 15న ఉచిత నెలవారీ మందులు 230 మంది రోగులకు ఇవ్వటము జరిగింది. జూలై 27న న జి.వి.రాజా రెడ్డి అనే పేషెంట్‌కు డాక్టర్ అనిల్ కుమార్ (MDS) వారి ఆధ్వర్యం లో పంటి సమస్యకు పంటి సెట్టును అమర్చనున్నారు. టి. పెదనారాయణ అనే 70 సంవత్సరాల వ్యక్తికి బ్యాక్టీరియా సంక్రమణ వలన సంభవించిన సెల్యులైటిస్ కి నిత్యము డ్రెస్సింగ్ చేయబడుతుంది. గ్రామంలోని ప్రజలు ఈ వాతావరణ మార్పు వల్ల నీటి కాలుష్యం కారణంగా డయేరియా రావడంతో వారికి తగిన చికిత్సను అందిస్తున్నాము.

GSPV ట్రస్ట్ వారు, గ్రామంలోని నిరుద్యోగ యువతి, యువకుల కోసం అందించే ఉపాధి శిక్షణతో భాగంగా, ఉచిత డ్రైవింగ్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ధన్యవాదములు.

-ఉమాదేవి. కోఆర్డినేటర్, GSPV ట్రస్ట్, కొగటం, కడప జిల్లా, ఆంధ్ర ప్రదేశ్





Review visit to abhaya Yuva Campus, Bengaluru

# NGO Update Karnataka







## NEED HELP?

Namaste,

As you would know, Yuva Abhaya campus in Bengaluru is accomodating 35 children who are learning Nadaswaram and Dolu. We need a used car /Omni for commutation purpose. We can pay some nominal amount. Please let us know if you know any.

Bhushan Bharateeya
9945141413

ಅಭಯ ಯುವ ಕಂಚಿ ಮಠ ಸಹಯೋಗದಲ್ಲಿ ನಡೆಯುತ್ತಿರುವ ಜೇನುಗೂಡು ಆಶ್ರಮ ಅಜ್ಜಗೊಂಡನಹಳ್ಳಿಯಲ್ಲಿ ನಡೆದ ಜುಲೈ ತಿಂಗಳ ವರದಿ. ನಮ್ಮ ಆಶ್ರಮದಲ್ಲಿ ಒಟ್ಟು 31 ಜನ ಮಕ್ಕಳಿದ್ದಾರೆ. ಮಕ್ಕಳಿಗೆ ಪ್ರತಿದಿನ 2 ಜನ ಶಿಕ್ಷಕರಿಂದ ನಾದ ಸ್ವರ ಮತ್ತು ಡೋಲು ಪಾಠ ಅಭ್ಯಾಸ ನಡೆಯುತ್ತಿದೆ.

ಈ ತಿಂಗಳು 3 ನೇ ತಾರೀಕು ಅಭಯ ಫೌಂಡೇಶನ್ನ ಸಂಸ್ಥಾಪಕರಾದ ಶ್ರೀ ಯುತ ಬಾಲಚಂದ್ರ ಗುರೂಜಿ, ಸುನೀಲ್ ಜಿ ಮತ್ತು ಯುವಶಕ್ತಿ ಫೌಂಡೇಶನ್ನ ಸಂಸ್ಥಾಪಕರಾದ ಶ್ರೀ ಯುತ ಭೂಷಣ್ ಜಿ ಅವರು ನಮ್ಮ ಆಶ್ರಮಕ್ಕೆ ಭೇಟಿ ನೀಡಿ ಮಕ್ಕಳೊಂದಿಗೆ ಮಾತನಾಡಿದರು. ಆಶ್ರಮದ ಕುರಿತು ಸಭೆ ನಡೆಸಲಾಯಿತು. ಈ ಸಭೆಯಲ್ಲಿ ಬಾಲಚಂದ್ರ ಗುರೂಜಿ, ಸುನೀಲ್ ಜಿ, ಭೂಷಣ್ ಜಿ ಮತ್ತು ಕಂಚಿ ಮಠದ ಶಶಿಧರ್ ಜಿ ಉಪಸ್ಥಿತರಿದ್ದರು. ಸಭೆಯಲ್ಲಿ ಆಶ್ರಮದ ಮಕ್ಕಳು ಶಾಲೆಗೆ ಹೋಗಲು, ಬರಲು ಈಗ ಬಾಡಿಗೆ ವಾಹನ ಉಪಯೋಗಿಸುತ್ತಿದ್ದು ಇದನ್ನೇ ಮುಂದುವರೆಸಲು ನಿರ್ಧಾರಿಸಲಾಯಿತು ಮತ್ತು ಅಭಯ ಫೌಂಡೇಶನ್ ಕಡೆಯಿಂದ ಹೆಚ್ಚುವರಿ ವಾಹನವಾಗಿ ಅಂಬ್ಯುಲೆನ್ಸ್ ಹೈದರಬಾದ್ನಿಂದ ತರಲು ಮಾತುಕತೆ ನಡೆಸಿದರು. ಆಶ್ರಮದ ಸ್ವಚ್ಛತಾ ಸಿಬ್ಬಂದಿ ಬೆಳಿಗ್ಗೆ 9 ಗಂಟೆ ತನಕ ಇದ್ದು ಮಕ್ಕಳು ಶಾಲೆಗೆ ಹೋದ ನಂತರ ಸ್ವಚ್ಛತೆ ಮಾಡಿ ಹೋಗಬೇಕು, ಮಕ್ಕಳ ಬಟ್ಟೆ ತೊಳೆಯುದು ಆಶ್ರಮದ ಸಿಬ್ಬಂದಿ ಮಾಲಾ, ಸಂಜಯ್ ಮುಂದುವರೆಸಬೇಕು ಎಂದು ತಿಳಿಸಿದರು. ಆಶ್ರಮದ ಹಿತ್ತಲಿನಲ್ಲಿ ಮಳೆಗಾಲದಲ್ಲಿ ಪಾತ್ರೆ ತೊಳೆಯಲು, ಬಟ್ಟೆ ಒಗೆಯಲು, ಮಕ್ಕಳು ಬ್ರೆಷ್ ಮಾಡಲು, ಕೈ ತೊಳೆಯಲು ಕಷ್ಟವಾಗುತ್ತಿರುವುದರಿಂದ ಅಭಯ ಫೌಂಡೇಶನ್ ಕಡೆಯಿಂದ ಮೇಲ್ಛಾವಣಿ ನಿರ್ಮಿಸಿ ಕೊಡುದಾಗಿ ಹೇಳಿದರು. ಈಗ ಮೇಲ್ಛಾವಣಿ ಕೆಲಸ ನಡೆಯುತ್ತಿದೆ.

ಸಿಬ್ಬಂದಿಗಳ ಸಂಭಾವನೆ ಬಗ್ಗೆ ಮಾತನಾಡಲಾಯಿತು. ಗ್ಯಾಸ್ ಮತ್ತು ವಿದ್ಯುತ್ ವೆಚ್ಚ ಯುವಶಕ್ತಿ ಕಡೆಯಿಂದ ಭೂಷಣ್ ಜಿ ನೋಡಿಕೊಳ್ಳುತ್ತಿದ್ದಾರೆ. ಆಶ್ರಮದ ಮಕ್ಕಳಿಗೆ ವಾರಕ್ಕೆ ಒಂದು ದಿನ ಟಿವಿ ತೋರಿಸುದು. ಅಭಯ ಫೌಂಡೇಶನ್ ಸಂಸ್ಥಾಪಕರಾದ ಬಾಲಚಂದ್ರ ಗುರೂಜಿ ಈಗಾಗಲೇ ಹೊಸದಾಗಿ ಟಿವಿ ವ್ಯವಸ್ಥೆ ಮಾಡಿದ್ದಾರೆ. ಇವಿಷ್ಟು ವಿಷಯಗಳ ಬಗ್ಗೆ ಸಭೆಯಲ್ಲಿ ಚರ್ಚಿಸಿ ನಿರ್ಧಾರ ತೆಗೆದುಕೊಳ್ಳಲಾಯಿತು.

ದಿನಾಂಕ ಜುಲೈ 17 ರಂದು ಆಶ್ರಮಕ್ಕೆ ಸವಿತ ಸಮಾಜದ ಶ್ರೀಯುತ ನಾಮದೇವ್, ಶ್ರೀ ಯುತ H. S. ಪ್ರಕಾಶ್, ಮಂಜುನಾಥ್ B.M. ಲಕ್ಷ್ಮಿನಾರಾಯಣ, ಮಂಜುನಾಥ್ ಮತ್ತು ಯುವಶಕ್ತಿ ಫೌಂಡೇಶನ್ ಸಂಸ್ಥಾಪಕರು, ಜೇನುಗೂಡು ಆಶ್ರಮದ ಸಂಸ್ಥಾಪಕರು ಆದ ಶ್ರೀಯುತ ಭೂಷಣ್ ಜಿ, ಕಂಚಿ ಮಠದ ಶಶಿಧರ್ ಜಿ ಭೇಟಿ ನೀಡಿ ಮಕ್ಕಳೊಂದಿಗೆ ಮಾತನಾಡಿ ಮಕ್ಕಳು ಎಷ್ಟು ನಾದ ಸ್ವರ ಡೋಲು ಅಭ್ಯಾಸ ಮಾಡಿದ್ದಾರೆ ಎಂದು ವೀಕ್ಷಿಸಿದರು. ನಂತರ ಸಭೆ ಮಾಡಲಾಯಿತು. ಈ ಸಭೆಯಲ್ಲಿ ಪ್ರತಿದಿನ ಮಕ್ಕಳಿಗೆ 40 ನಿಮಿಷ ಶಾಖೆ ನಡೆಸುವುದು, ಪ್ರತಿ ಭಾನುವಾರ ಮಕ್ಕಳನ್ನು ಸಾಂಘಿಕ್ ಗೆ ಕರೆದು ಕೊಂಡು ಹೋಗುವುದರ ಬಗ್ಗೆ ಮಾತಡಲಾಯಿತು.ನಾದ ಸ್ವರ, ಡೋಲು ಶಿಕ್ಷಕರ ಕುಂದು ಕೊರತೆಗಳ ಬಗ್ಗೆ ವಿಚಾರಿಸಿ ಶಿಕ್ಷಕರ ಮನೆಯನ್ನು ಆಶ್ರಮದ ಸುತ್ತ ಮುತ್ತ ಮಾಡಿಕೊಳ್ಳಲು ತಿಳಿಸಿದರು. ಪ್ರತಿ ಭಾನುವಾರ ಬಾಲಗೋಕುಲ ತರಗತಿ ನಡೆಸಲಾಗುತಿದೆ ಒಟ್ಟು 40 ಮಕ್ಕಳು ಭಾಗವಹಿಸುತ್ತಿದ್ದಾರೆ. ಇವಿಷ್ಟು ಜುಲೈ ತಿಂಗಳ ವರದಿಯಾಗಿದೆ. ಧನ್ಯವಾದಗಳೊಂದಿಗೆ ಮಾಲಾ ಸಂಜಯ್

# abhaya CCL Campus

CONTINENTAL COFFEE












అభయ CCL సాధికారత ప్రాంగణంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణలో భాగంగా మిగిలిన డ్రైవింగ్ ట్రయినింగ్ తరగతులను పూర్తి చేసుకోవటానికి 11 మంది విద్యార్థులు వచ్చి వెళ్లారు. విద్యార్థులు చాలా క్రమశిక్షణతో 10 రోజులపాటు చాలా శ్రద్ధతో నేర్చుకోవటం జరిగింది.

ఇప్పుడు ఆగస్టు నెలలో ప్రారంభించ బోయే ఉచిత తరగతులకు డ్రైవింగ్ నీర్చుకోవటానికి 12 మంది విద్యార్థులు అప్లికేషన్లు ఇచ్చారు.  వారికి ఇక్కడ నీర్పించే క్రమశిక్షణ, మానవత విలువలను వివరించడం జరిగింది. అందరూ డ్రైవింగ్ నేర్చుకోవటానికి ఉత్సాహంగా, ముందుకు వచ్చి వారితోపాటుగా ఇంకొందరికి తెలియచేస్తున్నారు.

జూలై మాసంలో పుట్టపర్తి మరియు హైదరాబాద్ కేంద్రాలలో ఆరోగ్య సేవలు అందిస్తున్న స్వాస్థ్య ఫౌండేషన్ ప్రతినిధులు మరియు సంస్థ వైద్య బృందం అభయ ప్రాంగణానికి విచ్చేసారు. వారు చేయబోయే ఆరోగ్య సేవలకు అభయ ప్రాంగణం ఉపయోగించవచ్చు అని యోచించి అడిగారు. స్వామి బాలచంద్ర వారికి పూర్ణ స్వేచ్ఛ ను ఇచ్చి సేవలు చేసుకోవచ్చు అని చెప్పారు.

శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆదేశం మేరకు కంచి కామకోటి మఠం నుండి ప్రత్యేకముగా వారి శిష్యులు అభయ ప్రాంగణాన్ని సందర్శించారు. స్వామి వారి ఆదేశం మేరకు అభయ సేవలు చేసేందుకు సిద్ధం అయింది.

అభయ భవిత కార్యక్రమాలలో భాగంగా శింగనమల శాసనసభ్యురాలు శ్రీమతి బండారు శ్రావణి గారితో భవిత గోడ పత్రికలు విడుదల చేయించాము. వారి ద్వారా నియోజక వర్గంలో వున్న ప్రభుత్వ పాఠశాల లో వున్న వేలాది విద్యార్థులకు వారి భద్రత గురించి అవగాహన కల్పించాలని అడిగాము. వారు సానుకూలంగా స్పందించారు.


గ్రామాలలో నిరుద్యోగ యువతను గుర్తించి అక్కడ అభయ కేంద్రాలను నెలకొల్పి ఆ గ్రామాలలోని నిరుపేద యువతి, యువకులకు ఉచిత భోజన వసతులు కల్పించి శిక్షణ తరగతులను నిర్వహించే కార్యక్రంలో భాగంగా కళ్యాణదుర్గంలో స్థానిక శాసన సభ్యులు వారి సహకారంతో, అభయ ఫౌండేషన్ శిక్షణ కేంద్రాన్ని మొదలు పెట్టి అర్హులైన వారికి ఉపాధి శిక్షణలు ఇచ్చేవిదంగా కార్య ప్రణాళిక చేస్తున్నాము. ఇందులో భాగంగా కళ్యాణ దుర్గం నుండి ప్రత్యేక బృందం మన ప్రాంగణాన్ని సందర్శించి చాలా సంతోషించారు.

ఇలాంటి మరెన్నో సేవలను చేస్తూ యువతను చైతన్య చేస్తూ వారికి స్వయం ఉపాధి పొందేలా ఉచితంగా శిక్షణలను నేర్పి వారి స్వంత కాళ్ళమీద నిలపడేవిదంగా తీర్చిదిద్ది, భారతదేశానికి, మంచి భావి భారత పౌరులను అందిస్తోంది అభయ ఫౌండేషన్. - B భార్గవ్, కూర్డినేటర్, అభయ CCL సాధికారత ప్రాంగణం, రోటరీ పురం, అనంతపురం జిల్లా.










**ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి**

**నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ**

**నియమించాలి**

శనివారం 13 జూలై 2024

**నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ**



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 12 ప్రభాతవార్త

అనంతపురం పరిధిలో వున్న రోటరీపురం కేంద్రంగా పని చేస్తున్న అభయ సాధికారత ప్రాంగణంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తు న్నామని శుక్రవారం అభయ సంస్థ అధినేత బాలచంద్ర పేర్కొ న్నారు. అభయ సంస్థ 2006 సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉపాధి కల్పించడమే కాకుండా మరెన్నో సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శిక్షణా తరగతులు ప్రారంభం అవుతున్నాయని శిక్షణలో భాగంగా ఆయుర్వేద తెరఫిస్ట్, మొబైల్ రిపేర్, డ్రైవింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్స్, హోంకేర్ నర్సింగ్, శారీ టై అండ్ డయ్, తదితర కోర్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన వారికి ఉచిత వసతి, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ తరువాత ధృవపత్రాలు, టూల్ కిట్స్ తదితర వస్తువులు 50 శాతం సబ్సిడీతో అందచే స్తామన్నారు. ఆసక్తిగల వారు క్యాంపస్‌లో లేదా పావన 7095537244, భార్గవ 9701241487కు సంప్రదించాలని అభయ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# abhaya
## Home of Happiness
## Update

The care for the abandoned is continueing at abhaya Home for the past 12 years without interruption, regardless of the number of residents. The atmosphere around abhaya Home is divine, with residents carrying on their work peacefully and enjoying their remaining lives.



Out of the 10 residents, little Swapna and senior resident Lakshmamma are facing difficulties, and caretaker Bhuvaneswari is taking care of them. The other residents are able to manage themselves.

During this month, Narasimha and Kalamma had their eye surgeries done through Peace Welfare Society, Hyderabad, free of charge. We are thankful for their kind support. They are now able to take care of their daily routines without any sight issues.





Whether there are few or many residents, the working staff remains the same. Cook, housekeeping, bedside assistant, driver, and manager need to be available all the time,maintaining a serving ratio of 1:1. Nevertheless, the founder is kind enough to run the home with utmost care.

A selfless volunteer, Naga Suresh Kumar, joined us at abhaya Home in July and is serving the cause of abhaya. He is a multi-talented person and is assisting the founder in his daily routine. We are very happy about his association.



Thanks to corporations like NILE Ltd. and Regal Rexnord for lending CSR funds to run abhaya Home. Scores of other donors, including Maharshi Rice Mills, Dhariwal Foods, Humanity Team, Billion Hearts Beating Foundation, Rajyalakshmi Hospitals, and others, pour in their resources month after month without a break.

NILE LIMITED Regal Rexnord

Many subscribers of the abhaya Nithyanna Seva Scheme serve food on their special occasions at abhaya Home. We thank them for their kind-hearted gesture.

Whenever the founder camps at abhaya Home, many visitors come to seek his advice and time. This month, members from Sai Seva Sangh, SPIN Saloon, SICCORS, Travancore Ayurveda, and abhaya Bhavita visited the founder.

The 1.25 acres of land beside abhaya Home has been leveled by deploying heavy machinery with the support of Regal Rexnord to create a driving track for abhaya Hyundai Motor Driving School. We expect this ground to be best used by the driving school students.



Sri PVK Sarathy from Squares Interiors, Hyderabad, visited abhaya Home and decided to take up partition work in the Skill Development Center on the premises, apart from repairing the old partitions done by them long ago. We are thankful for their support.




On another note, for the first time, abhaya Home is hosting a beautician course. Around 25 rural women are attending the classes, which will run for 45 days.

We also hosted 2 Meetings for women empowerment centers. More than 100 Rural Women gathered on each occasion. Founder said that as Telangana celebrating Bonalu (Serving Food) to Goddess...we too were celebrating it by serving food and tool kits to hundreds of Rural Women treating themselves like Goddesses.

Further, the campaign is on for the next batch of driving classes for boys. The plan is to start these classes in August 2024. **- Manga, Coordinator, abhaya Home of Happiness, Ibrahimapatnam.**

# abhaya Nithyanna Seva Scheme (aNSS)

Day by day, the activities of abhaya Home of Happiness increasing. As abhaya is offering all the services free of cost benefiting Destitute, Patients, Unemployed Youth all through the year, the need is felt to launch abhaya Nithyanna Seva Scheme at abhaya Home, S.No: 58, Vinobanagar Development Society, Ibrahimaptanm, RR Dist, TS. Accordingly abhaya team decided to launch a Scheme with simple guidelines. The food is provided on 1 day in a year or 1 day in a year for life time, coinciding Birthdays, Wedding days, Death Anniversaries, Festivals etc., at the choice of the Donor.



**Rs.1, 116/- for Annadanam on 1 day in a year**
**Rs.10, 116 /- for Annadanam on 1 day, every year for the life time**



**Notes:**

1. The names of donors shall be displayed in Gratitude Board at abhaya Home Dining Hall
2. A certificate of appreciation in this regard will be provided to the Donor along with Receipt.
3. The donations collected under this scheme will be kept in the form of FDR
4. The interest generated on such deposit will be used for providing food.
5. Project Coordinator: KSV Siva Krishna (Mobile No: 9959220450)







AXIS BANK

abhaya Home of Happiness
AXIS Bank, Hyderabad
A/c No: 912010024839320
IFSC: UTIB0000008
ECS facility available

ll the Donations will be exempted under 80G | abhayafoundation@yahoo.com | www.abhayahome.org | www.abhayafoundation.or

# Educare Update



## N.Sai kiran (M.Tech.,- NIT)

I Sai kiran.N, S/O N. Nirmala from Kalwakulthy, Nagarkurnool Dist. My father passed away due to jaundice in 2015, since then my mother struggled to run my family by doing tailoring. I also have a sister who completed recently BSc in social welfare residential degree college.

Coming to the Education, I completed my schooling in Jawahar Navodaya Vidyalaya which is a central government residential school, after that I joined B-Tech at Vasavi College of Engineering in civil engineering and completed in 2023 with full fee reimbursement. Through GATE merit score I secured seat in M.Tech at NIT Warangal in construction Technology in Management specialization for which I require financial help due to my family financial condition, and I need laptop to my course which is mandatory.


Requirements for laptop are 8GB RAM, 512 SSD, 2GB Graphiccard. After discussing fee structure with the Balachandra sir, Sir accept to support Rs.20,000/- out of Rs 37500/- rupees and also ready to provide a laptop with those specific features. I follow the guidelines of the foundation in the future. I will do a part time job and help my mother financially with a minimum of RS.1000/- and also contribute to abhaya foundation as my monthly donation of RS.1000/-

I want to extend my heartfelt gratitude to the abhaya family for promptly responding to my request and providing me with the required laptop with specific features within a week. Your swift support means a lot to me, and I am incredibly grateful to you .

## D Shanmukeshwar (B.Tech)



I am D. Shanmukeshwar, a 3rd-year B.Tech student at Anantha Lakshmi Institute of Technology and Sciences, specializing in CSE. This month,
I completed my 3-2 semester exams, although I was unable to attend my last exam due to fever. I have since recovered and am doing well.I would like to express my gratitude to abhaya for providing me with the opportunity to handle the abhaya website as part-time job, with an honorarium of Rs. 1000/-. Thank you.




## Ganesh Raja, Engeneering (NIT)



This month marked the beginning of our third semester on the 18th of July. We have a total of 24 credits this semester, which has proven to be quite demanding.
Our timetable is very hectic, with extra classes and lab sessions even on Saturdays and Sundays. Despite the busy schedule all the classes are progressing well. We were required to shift to a new hostel, while being good is located quite far from our lecture halls and department

building. In addition to my academic pursuits, I am also dedicating my free time to learning graphic design and video editing.

## Aishwarya Sheshadri, MBA ( CA aspirant)




I am Aishwarya Sheshadri from Vikarabad. I'm fine and my family is doing well. Due to different weather conditions, my body was affected by a cold and cough. Drinking hot water and doing pranayama every day gave me significant relief. I received my CA Intermediate results and, unfortunately, I couldn't clear the exams. I didn't even get any exemptions in any paper. Therefore,
I am looking for firms to join as a paid assistant to gain work experience. I'll study whenever I find time and will try to write exams if possible, as I don't want to leave the course. I have applied for jobs based on my MBA on various websites and informed known friends to work as a paid assistant in any firm. I am preparing for the interviews with newly amended tax and accounts information. My daily tuition continues as usual, as the children have started their PA-1 examinations. I am teaching for 2 hours per day in the evening. I thank Abhaya for the continuous support and encouragement.

## T.Shanmukh (B.Tech)



My name is T. Shanmukh, and I am currently pursuing my third year of B.Tech in the CSM (AIML) department at T.K.R College of Engineering and Technology. Due to the semester exams this month, the JAVA Full Stack program has been postponed. The JAVA classes will resume after the


To apply for a scholarship for my 4th year, I need a bonafide certificate, which the college will not issue unless the fees are paid. Therefore, I am requesting my Abhaya family to assist in covering my tuition fees. The fee particulars are as follows: Total fee: 70,000 INR, Scholarship: 25,000 INR. Requirement: Tuition fee: 30,000 INR, Library fee: 15,000 INR After the exams, I plan to complete the JAVA program. I am learning by understanding the concepts and applying my own ideas during the implementation process, which is helping me refine my coding knowledge. I want to express my heartfelt gratitude to my dear Abhaya family for supporting me in my education and helping me reach this point. I am deeply indebted to you all.Thank you so much.




## సమస్య:

*అయ్యా! లక్ష్యంతో బ్రతకమని అందరూ చెప్తూ ఉంటారు కానీ లక్ష్యం వున్నా విలక్షణముగా బ్రతకడం ఇంకా మంచిది అని పెద్దవాళ్లు చెబుతూ ఉండగా విన్నాము. దయవుంచి విలక్షణముగా బ్రతకడం గురించి వివరించండి.*

# 55. విలక్షణంగా జీవించడం ఎలా?



## వివరణ:

అందరు మనుషులు గానే ఉన్నా...ప్రతి ఒకరి DNA వేలిముద్రలు మాత్రము వైవిధ్యంగా వుంటాయి. అవి మనలను ఇతరుల నుండి వేరుగా గుర్తించడానికి ఉపయోగ పడతాయి. మరి జీవితములో విలక్షణత లేక వైవిధ్య భరితముగా ఎలా వుండడానికి సాధ్యం అవుతుంది?

పిల్లలూ! మన దేశానికి చాలామంది రాష్ట్రపతులుగా వుండి సేవలు చేసి వెళ్లిపోయారు. మీకు బాగా గుర్తున్న రాష్ట్రపతి ఎవరు? అని అడిగితే, ఏం చెప్తారు ఎవరి పేర్లు చెప్తారు?

ఈ ప్రశ్న నేను చాలా సమావేశాలలో అడిగాను. నాకు వెంటనే వింపించే పేర్లు Dr APJ అబ్దుల్ కలాం...లేదా Dr సర్వేపల్లి రాధా కృష్ణన్...ఇలా. ఇప్పుడు కూడా అవే పేర్లు చెప్పారు మీరు అనుకుందాం. అంతకంటే వేరే పేర్లు గుర్తుండే అవకాశం తక్కువ. మహా అయితే ప్రస్తుత రాష్ట్రపతి పేరు చెప్పొచ్చు.
ఒకే, పిల్లలూ...ఈ వ్యక్తులు ఎందుకు గుర్తున్నారు? చెప్పండి. ఇప్పటి దాకా ఎంతో మంది రాష్ట్రపతులు

దేశాన్ని సేవిస్తే కేవలం ఒకరు లేక ఇద్దరు వ్యక్తుల పేర్లు మాత్రమే గుర్తుండటానికి కారణం ఏమిటి? అందరు కూడ రాష్ట్రపతిగా వున్న వాళ్లే కదా? ఏమిటి వ్యత్యాసం? వీళ్ళు చాలా విలక్షణంగా జీవించారు. ఆదర్శమును అందరికీ పంచినారు.

లక్ష్యమున్న ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తారు.

కానీ విలక్షణంగా బ్రతికిన వాళ్ళు జన హృదయములో శాశ్వతముగా నిలచి పోతారు.

విలక్షణతను ఆంగ్లములో Unique అని అంటారు. మీరు వాణిజ్య రంగములో USP అనే అక్షరాలను వాడుతుంటారు. దీని అర్థం Unique Selling Point అంటే ఒకే రకమైన వస్తువులతో బేరీజు వేసినప్పుడు ఒక దానికి మాత్రమే ఉండే ప్రత్యేకత అని చెప్పొచ్చు.

అలాగే వ్యక్తులందరూ ఒకేలా వున్నా విలక్షణంగా వుండే వాళ్ళు అరుదుగా వుంటారు. వారి దారెప్పుడూ రహదారే అవుతుంది.

ఇలా చెప్పుంటే దక్షిణ భారత చలనచిత్ర నటుడు అయిన సూపర్ స్టార్ రజనీకాంత్ గుర్తొచ్చాడు. ఎందుకు... ఆయన స్టైల్ వేరే వుంటుంది. తన అభినయం, నటన, నృత్యం, సంభాషణలు పలికే విధానం అన్ని విలక్షణమే. అందుకే ఆయనను విలక్షణ నటుడు అంటారు. అసలు అతను నడిచే విధానం, వేషము, భాష, చూపు, కళ్ళ జోడు పెట్టే విధానం, నోటిలో బబుల్గం వేసుకునే స్టైల్ ఇలా ఏది చూసినా డిఫరెంట్‌గా వుంటుంది. అందుకే అందరికీ ఆరాధ్య నటుడు అయ్యాడు.

ఇక ప్రస్తుతములోకి వస్తే... మన ప్రజల రాష్ట్రపతి గురించి మాట్లాడుకుందాం. క్రింద పేర్కొన్న విలక్షణతలను ఒక్క సారి పరిశీలిద్దాం.

1. కలామ్ నిజాయితీకి సరళమైన జీవన విధానానికీ ప్రసిద్ధి. రాత్రి 2 గంటలకు నిద్రించి, ఉదయం 6:30 - 7.00 మధ్య లేచేవాడు. అతనికి టెలివిజన్ లేదు. తన వ్యక్తిగత ఆస్తుల్లో పుస్తకాలు, వీణ, దుస్తులు, ఒక సిడి ప్లేయరు, ఒక ల్యాప్టాప్ ఉండేవి. అతను వీలునామా ఏమీ రాయలేదు.
2. అతను DRDO కు డైరెక్టరుగా పనిచేస్తున్నప్పుడు క్షిపణుల మీద దృష్టి కేంద్రీకరించాడు. అగ్ని క్షిపణి, పృథ్వీ క్షిపణుల అభివృద్ధి, ప్రయోగాలకు అతనే సూత్రధారి. దీంతో అతనికి భారత దేశపు మిస్సైల్ మాన్ అని పేరు వచ్చింది
3. అతను భారత దేశపు రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారు అయ్యాడు. భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా అతనికి క్యాబినెట్ మంత్రి హోదా వచ్చింది. అతని కృషి ఫలితంగానే పోఖ్రాన్ -II అణుపరీక్షలు విజయవంతంగా జరిగాయి.
4. కలామ్ శాకాహారి, మద్యపాన వ్యతిరేకి, బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటించేవాడు
5. దేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నతో గౌరవించబడ్డారు.
6. చివరి క్షణము దాకా దేశ యువత తోటి మమేకం అయి జీవించారు.

ఇలాంటి జీవన శైలి వలననే కదా వారు మన గుండెల్లో నిలచి పోయారు. దీనినే విలక్షణత అంటారు. అంతే కాదు... ప్రపంచములో అద్భుత వ్యక్తులు ఎవరినైనా సరే తీసుకోండి... అది ఏ రంగములో అయినా సరే, వారికంటూ విలక్షణ జీవన శైలి వుంటుంది.

పిల్లలూ, ఎన్నాళ్ళు బ్రతికాము అన్నది కాదు...ఎలా బ్రతికాము అన్నది విలక్షణత. మీరు ఒక సారి మహాత్మా గాంధీ గురించి ఆలోచించండి... వారిలో అందరు గుర్తించ గలిగే విలక్షణత ఏమిటి ? అహింసను ఆయుధముగా చేసి భారతదేశ దాస్య శృంఖలాలు పగుల గొట్టి జాతిపితగా మారిపోయాడు కదా. ఆయన వేషము కూడా విలక్షణమైనదే. అందుకే వారు ఏమి చెప్పినా జనం తారక మంత్రంగా తీసుకున్నారు.

మీరు కూడా విలక్షణంగా బ్రతకాలి అనుకుంటున్నారా? ఒక సారి క్రింద పేర్కొన్న సూచనలు గమనించండి.

## సూచనలు:

*1. మేధస్సుకు పదును పెట్టండి*
*2. వ్యక్తిత్వమును ఉన్నతంగా పెట్టుకోండి*
*3. నమ్మకాన్ని, విలువలను పోగొట్టుకోవద్దు*
*4. ఆశావాహ దృక్పథాన్ని పెంచుకోండి*
*5. పరిస్థితుల మీద అవగాహనతో స్పందించండి*
*6. ఉన్నత లక్ష్యంతో జీవించండి*
*7. జీవితానుభవాలను పరిగణలోకి తీసుకోండి*
*8. విలక్షణత, సృజనాత్మకతతో పని చేయండి*
*9. ఇష్టాయిష్టాలు ఏమిటో గుర్తించి వర్తించండి*
*10. ఏ విధమైన తపనతో కాలం గడుపుతున్నారో గమనించండి*
*11. భావవ్యక్తీకరణను అద్భుతంగా వుంచండి*
*12. వ్యక్తి గత, దైనందిక, అలవాట్లు ఎలా వున్నాయి చూడండి*
*13. తీరిక సమయాన్ని ఎలా గడుపుతున్నారో ఆలోచించండి*
*14. ఎంత సరదాగా జీవిస్తున్నారో గమనించండి*
*15. ఇతరులతో సంబంధ బాంధవ్యాలు ఎలా వున్నాయి.*

ఇలా వీటిని ఆధారము చేసుకొని మనము కూడా విలక్షణముగా జీవించవచ్చు. యద్భావం తద్భవతి అన్నారు కదా...అంటే ఎట్టి భావనలో అట్టి వ్యక్తిత్వము అని. సాధారణ జీవితము అయినా పైన పేర్కొన్న గుణగణాలు మనము సాధించగలిగితే మనము ఏ రంగములో వున్నా అసాధారణ ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తూ వైవిధ్యంగా జీవించవచ్చు.

## ప్రేరణ మంత్రము

*You're born to be an original. Don't die a copy*



**abhaya FOUNDATION**

Central Office: abhaya, 502, Vipanchi Residency, Lane Beside
Paradise Take Away, Masab Tank, Hyderabad - 500 028.
Mobile : 9963002727, 9959220450
website : www.abhayafoundation.org / www.abhayahome.org
Email : abhaya@abhayafoundation.org
abhayafoundation@yahoo.com

Dear Sri

Greetings and gratitude.

As a distinguished public servant impacting countless lives, it is our privilege to connect with you and introduce abhaya Foundation, a Hyderabad-based NGO. Since inception in the year 2006, abhaya has been committed to its mission of 'Service with a H.E.A.R.T,' serving thousands of deserving individuals across the country. You can learn more about us at www.abhayafoundation.org

Our primary focus areas are Education, Empowerment, and Enlightenment. Below is a summary of our key activities:

- **abhaya Home of Happiness (aHoH):** Providing full care for destitute and needy individuals, benefiting over 100 people to date.
- **Government Schools Development Project:** Improving infrastructure and facilities in approximately 300 schools nationwide.
- **Super 60 Program:** Offering free residential coaching for Std X students for entrance exams to integrated professional courses, benefiting over 500 students.
- **abhaya Samskara Kendras (ASK):** Running 25+ centers in villages to provide post-school support and value education, benefiting 1,200 students annually.
- **Higher Education Assistance:** Providing financial aid and mentoring to over 800 students.
- **Skill Development Centres:** Conducting skill development and career-oriented courses across three centers in Southern states, helping over 10,000 families become self-reliant over the last decade.

abhaya was founded by Sri Sunku Balachandra, a dedicated social servant with over four decades of service. He has Travelled extensively across the country, inspiring over 2 million people through his interactions, motivational speeches, and six published books on culture and value systems. His latest book, **"Compass,"** aims to provide life skills and value systems to young students. The Telugu version has been distributed to about 25,000 government schools in the Telugu states under a Government Order The English version was launched in January 2024, with the Hindi version forthcoming.

We believe **"Compass"** can significantly help young students become responsible citizens, contributing to nation-building. We have attached a copy of the book for your perusal and request your assistance in distributing this book to deserving students in your region. We are happy to provide a printable version at no cost.





We look forward to your views and guidance in this noble endeavor.

With Love & Life for the Country
**For abhaya Foundation**

**K V Ramakrishna**
Chairman (+91 98197 89209)

Mission to serve with 'HEART (Healthcare / Educare / Awareness / Rural infra / Transformation)
All Donations are exempted under 80G of Income Tax






We thank our beloved Chairman, Sri KV Ramakrishna, Mumbai, for connecting iThink Logistics, Mumbai, for all the logistic support, including the cost of posting 1500 copies of Compass to Indian Parliament, MLAs of TG/AP/KAR. We profusely thank the company, which generously took care of Rs. 1,00,000/- towards printing labels and registered post. We offer our prayers for their well-being.- Balachandra

We profusely thank Sri Nikul & Team, iThink Logistics, Mumbai for their kindest support in doing this work with ease. We also thank India Post for picking the articles from abhaya Home Ibrahimapatnam. Our gratitude to the Chairman, Sri KV Ramakrishna for his leadership in the Mission.





https://youtu.be/pZhUGu-_77E?si=3YBXvIUD-L3LtoLS



ఇలాంటి వాళ్ళు దొరకడం మన అదృష్టం. అనుకున్న పని ముగించాలన్న పట్టుదల అంటే ఇదే...సెల్యూట్ to నాగ సురేష్ కుమార్, అభయ ఆనంద నిలయం

https://youtu.be/jabQC47A7pg?si=NKyp1f6TvjiI2R-m

## Compass reaching communities





















**abhaya Samskara Kendram (ask)** is the result of pain experienced by the Founder, seeing the present generation kids especially the Govt School going kids. He, after making note of his own experiences apart from many suggestions, advices, feedback, ideas received from the society for the past many years, conceptualised an innovative idea of uplifting the situation of government school students through ask in various parts of the country.

As of now, around 30 locations are identified for ask in South Indian States. Regal Rexnord CSR Funds to the tune of Rs.1,00,000/- PM is allocated for ask initiative. 30 Teachers and more than 1500 Rural Students are getting benefited by Mission ask Bharat. ask not only to benefit high school kids but empower the unemployed educated rural women. ask also imparting value education. ask Teachers are provided with regular training and they are empowered in their own location with a part time job. These teachers are paid a small honorarium of Rs. 4000/-PM for few Hours time they spent for the cause.

ask is meant for providing free tuition to 4th to 9th standard govt school students in remote villages. Every ask will have one teacher and 30 to 50 students, they will be engaged for 2 hours after school hours. The majority of these centers are running in the Govt School premises.

Apart from academics, ask is mainly focusing on human values, Indian Culture, Nationalism, Life Skills, Yoga, Meditation and Games in the children. The center will start with the National Song and be concluded by the National Anthem. While focus is on Students, Founder wished to make the teachers efficient by providing them requisite guidance, training, study aids literature, on and off line training. Ask Teachers Guide, Compass, Sunday Thoughts, Bharat Darshan, Launguage Books, Career Path Finder and other publications of abhaya, greatly playing the role in transforming the teachers and children.

Every weekend, teachers make the children engage in doing exercises, playing games (Indoor & Outdoor), Yoga, Meditation and crafts. Further, all the festivals and National days are celebrated at every centre. During the month of July, the founder reviewed a few ask centres at Khanajiguda, Telangana and Bhudagavi & Dharmavaram in Andhrapradesh and encouraged children on how to study, how to be expressive.

Every associate of ask Bharat is very happy in knowing many unknown things through abhaya What'sApp Group, Trainings of off line/online there by delivering the best in to tender minds.

In Tamil Nadu ask centers , celebrated Kamaraj's birthday, who was Indian independence activist and politician served as the Chief Minister of Madras and later founded the Indian National Congress. On the occasion of which, different schools conducted various competitions at various levels. Children from few ask centers won the prizes.

Punyapuram teacher took their students to fields for teaching field work. Few centers started conducting parents meeting to discuss the progress of the children. All the ask teachers are immensely thanking abhaya for the opportunity. **- Team abhaya.**



Bandaru Sravani, MLA, Singanamala launched abhaya Bhavita Posters for Govt Schools

## అభయ భవిత గోడ పత్రికలను ఆవిష్కరించిన MLA బండారు శ్రావణి

సమాజంలో జరుగుతున్న లైంగిక వేధింపుల సంఘటన ల గురుంచి సింగవమల శాసన సభ్యులు అయిన శ్రీమతి బండారు శ్రావణి గారి మాటలు సమాచార మాధ్యమాలలో విన్న అభయ బృందం, అభయ వ్యవస్థాపకుడు బాల బాలికల భద్రత గురించి ప్రారంభించిన అభయ భవిత కార్యక్రమం గురించి ఈ రోజు MLA ని కలవడం జరిగింది. అభయ భవిత గురించి వారికి వివరించి వారు అనుకున్న భద్రతా సూచనలు ప్రభుత్వ పాఠశాలల్లో తెలియ జేయడానికి అభయ ఫౌండేషన్ కు అవకాశం ఇవ్వమని కోరడం జరిగింది.

అభయ భవిత గోడ పత్రికలు వారి చేతుల మీదుగా విడుదల చేయించి...వాటిని అన్ని పాఠశాలలకు చేర్చే పనిని మొదలు పెడదామని చెప్పిన అభయ బృందాన్ని వారు ప్రశంసించారు. ఇలాంటి సేవలో స్వచ్ఛందంగా పాల్గొన దలచిన వాళ్ళు వెంటనే అభయ బృందాన్ని సంప్రదించ వచ్చు (70955 37244) - భార్గవ, కోఆర్డినేటర్, అభయ ఫౌండేషన్, రోటరీ పురం, అనంతపురం జిల్లా

abhaya FOUNDATION

wish to convey it's Heartfelt gratitude to F5 Networks, Hyderabad for their CSR Grant of Rs.5,00,000/-

www.abhayafoundation.org




## abhaya Bhavitha - Update

Schools and colleges have reopened, marking the perfect time to intensify the efforts of abhaya Bhavitha in raising awareness about women's safety. Founder Balachandra, Mamatha Eluri, Mallika, Pavana Kumari, Dr Sai Latha, Lavanya, Lakshmi, Maheswari and other volunteers actively carrying out awareness sessions  in various institutions in the Bharat. They apart from conducting sessions, distributing wall posters and calendars to spread the message. Together, we have made a significant impact, reaching over 3,000 kids and youngsters this month through sessions conducted at TSRJC, Mandal Parishat Schools, ZPHS Schools, Government Degree Colleges, social gatherings, private schools, government medical colleges, and pharmacy schools.

This time, 30 ask Teachers and Volunteers have also joined abhaya Bhavitha in their respective locations, further expanding our reach.

abhaya Bhavitha principles "Let's follow the Dasa Sutras, Let's live a well-protected life," was effectively conveyed through demonstrations of self-defense tactics, scenario examples, and poster presentations. With continued efforts, we plan to reach millions of people across the country by the end of the year, targeting both remote and urban areas. Many teachers and principals have requested additional sessions to campaign awareness among more students, covering topics like health, drug addiction awareness, and cleanliness. Some have also inquired about the free tuitions offered by ask Tuition Centres under abhaya.

We will continue to work on these initiatives under Breathing Bharat in the coming days.-**Team abhaya Bhavitha**







## నిరుద్యోగ యువతకు 'అభయ'ం

ప్రజాశక్తి-అనంతపురం

బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీపురం కేంద్రంగా పని చేస్తున్న అభయ సాధికారత ప్రాంగణంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. అభయ సంస్థ 2006 నుంచి వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి కల్పించడమే గాక, మరెన్నో సేవలు అందిస్తోంది. ప్రస్తుతం శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఆయుర్వేద థెరపిస్ట్, మొబైల్ రిపేర్, డ్రైవింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్స్, హోమ్ కేర్ నర్సింగ్, శారీ డ్రై అండ్ డై కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. ఎంపిక చేసిన వారికి ఉచిత వసతి, భోజనం సౌకర్యం ఉంటుంది. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం, టూల్ కిట్స్, తదితర వస్తువులను 50 శాతం సబ్సిడీపై అందిస్తారు. ఆసక్తి గల


చిన్నారులతో అభయ ఫౌండేషన్ ప్రతినిధులు


అభ్యర్థులు క్యాంపస్‌లో కానీ లేదా పవన్-7095537244, భార్గవ్-9701241487 కు ఫోన్ చేయవచ్చు.

**abhaya Bhavita @ Nanded** Taking lead from Founders' lectures in various institutions at Nanded, I grabbed the chance to spread the cause of abhaya Bhavita on 22nd and 23rd July at Yeswanth Mahavidyalaya (100 students), Dr. SCGMC (120 students), SRTM University - Pharmacy School (150 students) and Nagarjuna Public High school (800 students) I made it a point to explain the 10 tips for girls safety wherever possible. I also demonstrated self-defense tactics tailored to various scenarios. I am grateful for the opportunity provided by abhaya, which allows me to rejuvenate and continue this important work. It is my honour to take Bhavita and spread the messages for the generations like a squirrel in this Mission. **- Dr.P.Sai Latha, MBBS, MS, DNB (OBGY), Board Member, abhaya Foundation, Nanded, Maharashtra**

# భారత దర్శన్



## బద్రినాథ్



బద్రినాథ్ కి చేరుకున్న వెంటనే అక్కడి ఉష్ణోగ్రతలలో తగ్గుదల ఉన్నప్పటికీ మేమందరము భారత దేశ సరిహద్దుల్లో ఉన్న చివరి గ్రామమైన 'మానా గ్రామాని'కి బయలుదేరి వెళ్ళాము. అలాగే వ్యాస మహర్షి గుహ, గణేశ గుహ, సరస్వతీ నదిని కూడా చూసాము. అక్కడ ఉన్న ప్రతి ఒక్క ప్రదేశం కూడా ఏదో ఒక పౌరాణిక సంఘటనను, ఒక అద్భుతమైన సందేశాన్ని మనందరికీ అందిస్తాయి.

ఇక మరో విషయం ఏంటంటే, నేను నా భారత యాత్రలో దీనిని కూడా చేజార్చుకోలేదు. నా అనుభవాలు అన్నిటిని మరచి పోకుండా కలకాలం గుర్తుంచుకునేలా ఏ రోజు కారోజు చక్కగా వ్రాసుకుంటూ నా పరిశీలనలను రికార్డ్ చేయడమే కాకుండా ఆయా ప్రదేశాల్లో ఉన్న ప్రజలతో మరియు తోటి యాత్రికులతో కలిసిమెలిసి సంభాషించడం మొదలైన వాటిని కొనసాగిస్తూ అలా తెలుసుకున్న విషయాలను విశేషాలను కూడా వ్రాసుకుంటున్నాను. కారణం ఏమిటంటే తర్వాత రాబోయే తరాల వాళ్ళు ఈ ప్రదేశాలను తెలుసుకోవడానికి ఈ అనుభవాలు మూలాలుగా ఉపయోగపడతాయి అన్న ఆలోచన.



ఆ తర్వాత సుమారుగా సాయింత్రం మేము బద్రీనాథ్ క్షేత్రానికి తిరిగి చేరుకున్నాము. నా తోటి వారు అందరూ ఇక ఆరోజుకు అలసిపోయి తమ గదులకు వెళ్ళి విశ్రాంతి తీసుకోవాలన్న ఆలోచనతో వెళ్తే, బద్రికి చేరుకున్న వెంటనే నేను అసలు రేపు బ్రతికి ఉంటానో లేదో అన్నట్టుగా ఆలయంలోకి పరిగెట్టిపోయాను. నాలోని అహంకారాన్ని, జీవితం పట్ల ఉన్న బంధములను, బంధనములను అన్నిటినీ తెంచివేస్తున్నట్టు గా ఆయన ఆశీస్సుల కోసం ఆయన పాదాల దగ్గర నా తలను వాల్చాలనుకున్నాను.

ఒక పక్కన అలకనంద చల్లటి ప్రవాహము, దాన్ని పక్కనే ఉన్న వేడి నీటి బుగ్గలు అక్కడికి వచ్చిన ప్రతి యాత్రికుడిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తాయి. అక్కడ నీళ్లు చాలా వేడిగా ఉన్నాయి. కానీ ఎలాగోలా నేను స్నానం చేస్తూ సేద తీరాను. ఇంతలో ఇక ఆ రోజుకు గుడి మూసి వేస్తున్నందుకు గుర్తుగా గుడి గంటలు మోగాయి. అక్కడే ఉన్న స్థానికులు ఆ విషయం చెప్పారు.

వెంటనే నేను తడి దుస్తులు అక్కడే ఒక మూల కవర్ లో పెట్టేసి, పొడి దుస్తులు మార్చుకుని ఆలయానికి పరిగెట్టి వెళ్లిపోయాను. ఆ రాత్రి సమయంలో బద్రి నారాయణ, ఆయన అనుయాయుల నిజరూప దర్శనము కలగడం అన్నది నన్ను అత్యంత ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ దైవానుగ్రహాన్ని వర్ణించడానికి నా దగ్గర భాష లేదు. వర్ణనాతీతమైన అనుభూతి అది. చాలా దివ్యంగా అనిపించింది.

ఇక ఆలయం నుంచి బయటకు రాగానే తోటి యాత్రికులతో కలిశాను. వారంతా కూడా గదిలో కాస్తా విశ్రమించి ఫోటోలు తీసుకోవడానికి వచ్చారన్న మాట. మేమందరము బద్రీనాథ్ ఆలయాన్ని నేపథ్యంగా తీసుకుని, సంతోషంగా ఫోటోలు తీసుకున్నాము. ఆ తర్వాత హోటల్ కు చేరుకుని రేపు మళ్లీ మాకు దర్శనమవుతుంది అన్న ఆశ తోటి నిద్రపోయాం.

తిరిగి ఉదయం 6 గంటలకి ఆలయ సముదాయానికి తయారై వెళ్లాను. మిగతా సభ్యులు అందరూ వాళ్ళ నమ్మకాలు ఆచారాల ప్రకారం శ్రాద్ధ కర్మలు నిర్వహించడానికి బ్రహ్మకపాలానికి వెళ్లారు. అంటే శివుడు బ్రహ్మ హత్యా పాతకం చేత ఈ ప్రదేశంలోనే దోష నివారణం చేసుకున్నాడని నమ్ముతారు. నేను మొదట త్వరగా దర్శనం చేసుకుని వచ్చేద్దామని అనుకున్నాను

కానీ అక్కడ ఆలయాన్ని చేరుకున్న తర్వాత మూడు గంటల అభిషేక దర్శన పూజ జరుగుతోంది. ముందు రోజు రాత్రి నేను హిందూపూర్ మధుతో మాట్లాడుతున్నప్పుడు ఆయన ఏం చెప్పారంటే ఒక ఖరీదైన సేవ ఉంటుంది ఉదయం అది సుమారు 4,500 రూపాయలతో కూడింది. నువ్వు అసలు దాన్ని వదులుకోవద్దు అని చెప్పారు. కానీ భారత దర్శనములో ప్రతి ఒక్క పైసాను లెక్క చూసుకుంటున్నందువల్ల, నేను అలాంటి ఖరీదైన ఆలోచనలను మనసులో నుంచి తుడిచి వేశాను. ఆశ్చర్యంగా అక్కడ ఉన్న ఆలయ సిబ్బంది నా వస్త్రధారణ చూసి...చాలా వినయంగా నన్ను స్వాగతించి అంతరాలయంలో మూల మూర్తులకు జరుగుతున్న అభిషేక దర్శనానికి నన్ను లోపలికి పంపారు. ఇదంతా రుసుము ఏది కూడా కట్టకుండా...ఎలాంటి చీటీ తీసుకోకుండా నే జరిగింది అంటే నాకు నమ్మశక్యంగా లేదు. నేను ఆ బద్రీనాథుడు నాకిచ్చిన భాగ్యానికి, అనుగ్రహానికి వారి దివ్య పాద సన్నిధిలో కృతజ్ఞతలు తెలుపుకుంటూ... శరణాగతిని వ్యక్తం చేస్తూ... ఆ గర్భగుడిలోకి ప్రవేశించాను. ఇక అక్కడ స్వామి వారికి జరుపుతున్న శాస్త్రోక్తంగా నిర్వహించే ఆచారాలన్నిటిని గమనించాను. ఆ తర్వాత అభిషేక ప్రసాదాన్ని తీసుకొని, దానితోపాటు అత్యంత అద్భుతమైన దివ్యానుగ్రహ ఆశీస్సులను హృదయంలో నింపుకొని హోటల్ కి చేరుకున్నాను.

ఇక క్షేత్రమేదైనా...అక్కడి దేవుడు ఎవరైనా నా గురించి నేను ప్రార్థించింది ఎప్పుడూ లేదు...ఈ విశ్వములో ఉన్న ప్రతి ప్రాణికోసము అత్యంత శ్రద్ధతో ప్రార్థించాను. కారణం నాకంటూ ఏ కోరికలు లేక పోవడమే...చచ్చే దాకా సమయాన్ని పూర్తిగా పరుల సేవలో గడపాలన్న ప్రబలమైన ఆశయంతో ఇక నా కోసం ఏదైనా కోరాలన్న ఆలోచనే ఎక్కడ రాలేదు. ఇక దైవ దర్శనం తరవాత మళ్లీ అందరం మా యాత్ర ప్రారంభించాము.





హరిద్వార్, మానసా దేవి ఈ ప్రాంతం అంతటా అనేక కొండచరియలు విరిగిపడటంతో, ప్రయాణం మరో రోజు ఆలస్యమైంది, అందుకే రాత్రికి ఢిల్లీకి తిరిగి వెళ్లకుండా, హరిద్వార్‌లో ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాము, 12AM కి శివ గంగా హోటల్‌కు చేరుకున్నాము.

మరుసటి రోజు ఉదయం 8 గంటలకు అందరం అల్పాహారం తీసుకున్న తర్వాత, హరిద్వార్ క్షేత్రానికి వెళ్ళాము. అక్కడ హరి కి పౌరి వద్ద గంగ చేరుకుంది. గంగానది పర్వతాలను విడిచిపెట్టి, దాని అత్యంత అద్భుతమైన రూపం మరియు ప్రవాహంతో మైదానాలలోకి ప్రవేశించే ఖచ్చితమైన ప్రదేశం ఇది అని నమ్ముతారు. హరి కీ పౌరి లో ప్రతిరోజూ వేలాది మంది యాత్రికులు పవిత్ర స్నానం చేసే ప్రాంతం.

తండ్రి ఆత్మ విష్ణు లోకానికి చేరాలని ప్రార్థనలతో గంగామాత ఒడిలో తండ్రి చితా భస్మాన్ని నిమజ్జనం చేశాను. అందరూ కూడా గంగానదిలో పవిత్ర స్నానం చేసి పూజలు చేశారు. ఢిల్లీ చేరుకోవడానికి మిగిలి ఉన్న కొద్ది సమయాన్ని పరిగణనలోకి తీసుకుని, బిల్వ కొండలు మరియు నీలా కొండలపై ఉన్న మానసా దేవి మరియు చండీ దేవిని దర్శించుకోవడానికి మేమంతా త్వరగా కదిలాము. సమయ భావాన్ని దృష్టిలో వుంచుకుని రెండు ఆలయాలకు రోప్‌వేలో తిరిగాము.



మానసా దేవి శివుని మనస్సు నుండి పుట్టిందని మరియు అతని కుమార్తెగా భావించబడుతుందని నమ్ముతారు. ఆమె ఉత్తరాఖండ్ రక్షకురాలు, మానసా దేవి ఆలయం ఒక సిద్ధ పీఠం. క్షేత్రం లో కొలువైన అమ్మ భక్తుల కోరికలను తీరుస్తుందని అంటారు. హరిద్వార్‌లో ఉన్న అటువంటి మూడు పీఠాలలో ఇది ఒకటి, మిగిలిన రెండు చండీ దేవి ఆలయం మరియు మాయా దేవి ఆలయం. లోపలి మందిరంలో ఇద్దరు దేవతలు ఉంటారు. చుట్టూ గుంపు ఉండటం వలన సుధా నాగరాజు తన మనీ పర్స్ మరియు లక్ష్మి బహుమతులు కూడా పోగొట్టుకున్నారు. ఈ సంఘటన వలన ఆమె కొంచెం కలత చెందినట్లు కనిపించింది.

తరువాత, దుర్గాదేవి అయిన చండీ దేవిని సందర్శించారు, శుంభనిశుంభ మరియు చండముండాసురులను చంపిన తరవాత అమ్మ వారు కొంతకాలం ఇక్కడ విశ్రాంతి తీసుకున్నారు. కొండపై ఉన్న స్తంభంలో ఆమె స్వయంభువుగా వెలిసింది అని స్థానికులు నమ్ముతారు. ఆ కారణంగా ఈ ప్రదేశం పవిత్రమైంది. ఆ తల్లి రాక్షస సంహారం చేసింది.



దేశ సౌభాగ్యం సౌశీల్యం సాధికారత కై ఆశీర్వాదం కోసం నా హృదయంలో ఏడుస్తు వేడుకున్నాను. పూజారి నన్ను పువ్వులు సమర్పించమని చెప్పి, అమ్మవారి పాదాల ముందు ఉంచిన ప్రసాదం ఇచ్చాడు. పూజారి చేసిన ఈ చర్యతో నేను మంత్రముగ్ధుడయ్యాను. వాహనం వద్దకు తిరిగి వస్తుండగా, టీమ్‌కి ఇదంతా వివరించి...తన వస్తువులు పోగొట్టుకున్న సుధ నాగరాజుకు అమరనాథ్ సన్నిధిలో ఇచ్చిన రజత జ్ఞాపిక తో పాటు ప్రసాదాన్ని అందజేసాను.

ఎనిమిది రోజుల పాటు ఈ భూమి మీదున్న అత్యంత పవిత్రమైన ప్రదేశాలకు ప్రయాణం చేస్తున్నందున తీర్థయాత్రలో కలిసిన బృందం అంతా మంచి స్నేహితులమయ్యారు. ఎన్నో విధాలుగా ఒకదానితో ఒకటి బంధాన్ని కలిగి ఉన్న భారతీయ సంస్కృతి మరియు వారసత్వానికి ధన్యవాదాలు తెలుపుకోవాలి. తీర్థ యాత్రలు అన్ని కూడా విలువలు, స్నేహం, ప్రేమ, సమయ పాలన, పరస్పర అవగాహన, ఆధ్యాత్మికత ఇలా ఎన్నో విషయాలను మనకు నేర్పుతాయి అని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు.

నాగరాజు మరియు వారి కుటుంబ సభ్యులు నన్ను వారి కుటుంబ సభ్యుడిలాగా చూసుకున్నారు... యాత్ర సమయంలో నా ఖర్చులు మొత్తం కూడా వాళ్ళే చూసుకున్నారు. భరత దర్శనంలో ముందుకు సాగుతున్నప్పుడు జట్టులోని ప్రతి ఒక్కరి కోసం నేను ప్రార్థించడం తప్ప నేనేమి చేయగలను.

ఆర్టికల్ 370/35A రద్దు - భారతదేశానికి చారిత్రాత్మక దినం: నేను దేవి ఆలయ సముదాయం నుండి బయటకు వస్తున్న సమయంలో, భారత రాజ్యాంగంలోని 370/35A ఆర్టికల్‌ను భారత పార్లమెంటు రద్దు చేసిన అద్భుతమైన వార్తతో మాకు స్వాగతం లభించింది, ఇక మునుముందు జమ్మూ కాశ్మీర్ కూడా భారతదేశంలో అంతర్భాగంగా ఉండబోతోంది. ఆర్టికల్ 370/35 రద్దు... ఎగువ సభ (రాజ్యసభ) యొక్క చారిత్రాత్మక నిర్ణయం. తద్వారా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించడంలో ఖచ్చితంగా ఒక భారీ ముందు అడుగు... 130 కోట్ల మంది భారతీయులకు అత్యంత శక్తివంతమైన రోజు. కాశ్మీర్ ఇప్పుడు మిగిలిన భారతదేశంతో సమానంగా అన్ని శక్తులతో తల ఎత్తగలదు. భారతదేశాన్ని ఉద్ధరించడానికి కావలసిన నాయకులను సృష్టించినందుకు నేను దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మరిన్ని అధికారాలు కాశ్మీరీలను మరింత శక్తివంతం చేస్తాయని ఆశిస్తున్నాను. కోల్పోయిన వైభవం మరియు కాంతి ఊహించిన దాని కంటే త్వరగా తిరిగి వస్తుంది అని ప్రగాఢంగా విశ్వసిస్తాను. ఆర్టికల్ 370 మరియు ఆర్ట్ 35A, ఏడు దశాబ్దాలకు పైగా ఈ దేశాన్ని పీడిస్తున్న నయం చేయలేని రాజకీయ క్యాన్సర్‌గా మిగిలిపోయాయి. ఇప్పుడు మన దేశభక్తి, అంకితభావం, సమర్థత మరియు ప్రఖ్యాత రాజకీయ శస్త్ర వైద్యులు దీనికి నివారణను ఈ రోజు భారత పార్లమెంటులో కనుగొన్నారు. వారు తమ పూర్తి శ్రద్ధ, పట్టుదల, చతురత, నైపుణ్యం మరియు సంకల్ప శక్తితో క్యాన్సర్ కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు. మోడీ జీ, అమిత్ షా జీ, వారి బృందానికి మరియు ప్రభుత్వంలోని ప్రతి విభాగానికి హ్యాట్సాఫ్. స్వాతంత్ర్యానంతర కాలంలో దేశం తర్వాత ఇది చారిత్రాత్మకమైన రోజు. కాశ్మీర్ ఇప్పుడు ఆరోగ్యంగా మరియు సంపన్నంగా తన చేతులు, తలలు మరియు హృదయాలను మిగిలిన భారతదేశానికి అందజేయాలని ఆశిద్దాం. దాని శక్తి మరియు సాధికారత అలాంటిది... దాని ధైర్యం మరియు ప్రోత్సాహం.పార్లమెంటు నిర్ణయాన్ని దేశం మొత్తం సంబరాలు చేసుకుంటున్న సమయంలో మేము ఈరోజు 300కిలోమీటర్లకు పైగా ప్రయాణించి న్యూఢిల్లీ చేరుకున్నాము. (ఇంకా వుంది)







## Squirrel at Breathing Bharat

As part of Breathing Bharat, we conducted a series of sessions through our founder during his brief tour to Nanded on 22nd & 23rd July 2024 at Dr. SCGMC Nanded, SRTM University, Yeswanth Mahavidyalaya, and Nagarjuna Public School. We received positive feedback from all locations, with students feeling inspired and motivated by the sessions. I tried my best to make use of his time and coordinated with multiple institutions and successful in arranging his lectures. More than 1200 people benefited from these lectures. Thank you uncle for blessing me with a beautiful saree and caring me like your daughter as I reach the 5th month of my pregnancy journey. Words cannot express my happiness, I can only shed tears of joy for being blessed with abhaya as my family **- Dr.P.Sai Latha, MBBS, MS, DNB (OBGY), Nanded**
































Link : https://www.youtube.com/watch?v=geKTrNtY3fU






Wishing a very Happy Birthday to our beloved CS PS Rao, a pillar of strength and support in my life for 3 decades! His unwavering presence in every important moment in life and his nurturing care for abhaya have always been invaluable. I owe him the deepest gratitude and wish him the best in life. Dear Sir, you are a superhuman being for many people like us in the profession. We all pray for you as you cross yet another milestone in life. May your birthday be filled with joy, love, and all the happiness you deserve!

**With ❤️ 🤗🙇**
**Balachandra**

## 24th July 2024 - Wednesday



Murthy, Social Worker Rajahmundry





Dining with TGRSJC young girls



CA Balaji, KDG - Model Constituency



CA BJRao, Auditor
B Madhavi, Social Worker

www.abhayafoundation.org







Congratulations to abhaya SoulDear Sri B Shyam Sunder Gupta, Bengaluru on receiving Vasavi Award of Excellence in Karnataka . Very wonderful news for all of us who are associated with him. Our association is more than 3 decades and he is regular in supporting Mission abhaya along with his family. We pray for his wellbeing. Looking forward to seeing many more such honours and recognitions in his life ahead. **- Team abhaya**




While welcoming Sri MVR Krishna Theja to his home land AP as Director (Rural Development) at the office of Dy.CM of AP...we wish to share his candid thoughts about good work. We had a wonderful opportunity to work with him during Kerala Floods. Since then our association continued and continuing. We offer our prayers for his new innings with Govt of AP for doing more good work. **With ❤️ Balachandra**

🔗 https://youtu.be/tBv42wRPQB0?si=qqkC-R0knMlaPvqy



సాయిరాం నెలకు ఒక్క సేవ కార్యక్రమం తప్పకుండా చేయాలని అనుకుంటేనే మా వల్ల కావడం లేదు.ఎంతో ఇబ్బంది పడి ఆ నెలలో అనుకున్న సేవ కార్యక్రమం ఏదో ఒకరకంగా ముగిస్తున్నాము.మీరు నెలలో ఇన్ని కార్యక్రమాలు ఎన్నో రాష్ట్రాల్లో చేయడం అవి కూడా ఏదో మమ అనిపించుకునేలా కాకుండా పకడ్బందీగా చేయడం నిజంగా సత్యాసాయి బాబా వారు మీకు ఇచ్చిన ఆశీర్వాదం సాయిరాం...ఆ blessings అలాగే ఎప్పటికీ వుండాలని మరింత శక్తి ఇవ్వాలని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారిని కోరుకుంటున్నాను. మీరు చేసే సేవల్లో రోజు మీ స్టేటస్ లో చూస్తుంటే 1%కూడా మేము చేయలేమనే భాద ఎప్పటికీ మనస్సులో నలుగుతూ వుంది సాయిరాం...ఏది ఏమైనా మీకు పాదాభివందనం సాయిరాం. - M. ప్రేమ్ కుమార్,టీచర్,హైదరాబాద్,తెలంగాణ

శ్రీ బాలచంద్ర స్వామీజీ, ఖమ్మం లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం వచ్చారు. అక్కడ స్కూల్ పిల్లల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం చేసారు. తర్వాత పిల్లలతో చాలా సరదాగా గడిపారు. పిల్లలకు సంస్కారము, క్రమశిక్షణ గురించి వారికి అర్థమయ్యే రీతిలో చెప్పారు. ఉపాధ్యాయులు ఎలా ఆకర్షణీయంగా నవ్విస్తూ బోధించాలి అన్నది చెప్పారు. ఆస్క్ ట్యూషన్ సెంటర్ నడిపే ముగ్గురం టీచర్స్ వెళ్లా ము. గురువు గారిని కలిసాము. మాకు సమయం ఇచ్చి మరిన్ని విషయాలు తెలియజేశారు. సార్ మా ఖమ్మం జిల్లాకు రావడం ఎంతో ఆనందం కలిగింది. వారికి మా ఖమ్మం జిల్లాకు వచ్చినందుకు ధన్యవాదములు. - సుభద్ర, ask టీచర్





సాయిరాం బాలు, చాల సంతోషంగా వుంది చూస్తుంటే...తెలిసిందే కానీ మరొకరి ద్వారా వింటుంటే ఇంకొంచం సంతోషం కలుగుతుంది. కారణజన్ముడు నీవు. అంటే ఎదో సంసార పక్షాన ఏప్పుడో అడపా దడపా కొంత సేవలు చేసే వాళ్ళు చాలా మంది వున్నారు. కానీ నువ్వు నీ జీవితాన్ని పూర్తిగా సేవలో నిమగ్నము చేసావు. ఎంతో మందికి స్ఫూర్తిని అందిస్తున్నావు. ఎందరో జీవితాలలో వెలుగు నింపుతున్నావు. స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ వుండి ఇంకా ఎంతో మందికి స్ఫూర్తిని అందించాలి. ఎన్నో వందల, వేల, లక్షల మంది నీ ద్వారా లబ్ది పొంది జీవితాన్ని సుగమం చేసుకోవాలని స్వామిని ప్రార్థిస్తున్నాను బాలు. సాయిరాం - టి. మధుసూధన రావు, హిందూపురం, ఆంధ్ర ప్రదేశ్

విద్యార్థి జీవితాలు మలుపు తిప్పుతున్నారు. యువత జీవితాలు మలుపు తిప్పుతున్నారు. వృద్ధాప్యంలో దిక్కులేని వాళ్ళకు అభయమిస్తున్నారు. యువత జీవనోపాధి మార్గాలను చూపుతూ శిక్షణ ఇస్తూ, మనుషుల మదిలో దైవభక్తిని, దేశ భక్తిని, విజ్ఞానాన్ని, వివేకాన్ని నింపుతూ సమాజాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తున్న స్వామి బాలచంద్రకు అనేక ధన్యవాదములు - వరలక్ష్మి, ask టీచర్, హస్నాపూర్, మహబూబ్ నగర్ జిల్లా






Dear Balachandra, I forwarded this message to Chinmaya Group.- PVN Rao, Bellary, Karnataka

"Sri Balachandra, the founder of abhaya foundation doing lot of social service in Hyderabad. I feel proud to say that he is my cousin brother. He is unmarried and dedicated to social service. He is a qualified Company Secretary, and studied Law after completing his degree in B.Sc., interested can donate to abhaya Foundation.

Annayya! Swami chose you as one of HIS Instruments. So you are no different from HIM. Most of us just tell Daivam Manusha Rupena but only few experience it.
So don't be afraid. No one can even in their dreams do harm to you as our beloved Sai Maa all forms always protects you. I know how difficult it is to run institutions through selfless service. Always you are in my prayers because this land of Bharat requires gems like you. **- Sai Lakshmi, Chennai, Tamilnadu**



Proud of you brother, amazing, no words but pryings Swami for your good health to continue your journey till you reach your goal. **- M Uday Bhaskar Reddy, Hyderabad**

నమస్తే స్వామీజీ! మీరు మరియుఅభయ ఫౌండేషన్ నాకు చాలా అభిమానం నిజానికి ధైర్యం, సాహసం, సేవాగుణం, మంచితనం, నీతి నిజాయితీ జీవితంలో ఎలా ఉండాలి అనేది మీ ద్వారా మాకు అర్థమవుతుంది సత్య సాయి బాబా గారు బ్రతికి మన మధ్య లేరు అన్నది జీర్ణించుకోలేని సత్యం కానీ ఆయన రూపంలో మా మధ్య మీరు ఉన్నారు అనేది నా నమ్మకం నిజానికి నిస్వార్థంతో కూడిన మీ సేవలు చాలావరకు కొనియాడాదగినవి ఎందరో జీవితాలకి స్ఫూర్తి నింపుతూ మనోధార్యానిస్తున్న మీకు దేవుడు ఇంకా శక్తినిచ్చి ఎందరికో మార్గదర్శకులుగా ఉంటారని ఆశిస్తున్నాము - సూర్యనారాయణాచారి, ఆంగ్ల ఉపాధ్యాయులు, అనంతపురం





All the best, for the wonderful inspiration, Praying Swami to bless you with good health and strength to serve Swami to His satisfaction. Sai Ram. **- Srinivasa Reddy, Bagepally, Karnataka**

గురువు గారు, మీకు భగవంతుడు ఇంత జ్ఞానం, ఓపిక, శక్తి, సేవా తత్పరత, వాక్చాతుర్యం, మంచి మనసు ఇచ్చినందుకు మేము అదృష్టవంతులం. ఆ సత్య సాయిబాబా ఆశీషులు మీకు ఎల్లప్పడు ఉండాలని ప్రార్థిస్తూ--- ఈ రోజు నుండి మిమ్మలను ఒక గురువుగా స్వీకరిస్తూ నమస్కరిస్తున్నాను - భిక్షం, AGM, BSNL, హైదరాబాద్






76. ఆ.వె॥ ప్రతిభ గల చేయి ప్రళయాన్ని ప్రణయాన్ని।
తాండవింపజేయు తలచుకొన్న॥
చేతు లెన్నైనేమి చేతలొక్కని వవును।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

భావం : నేర్పు గలవారు నిర్మించగలరు, కూల్చగలరు కూడా. అతని అభిప్రాయమే ఆదేశ మౌతుంది అతని చేతలను అన్ని చేతులు అనుసరిస్తాయి.



# Important for abhaya Donors

**As per the new amendments in FCRA act, abhaya has opened a new current account at SBI, New Delhi branch for Foreign Contributions.**
All **Indian Donations** must be through **Axis Bank / State Bank of India**
**Please do not deposit / transfer Indian Donations in / to State Bank, FCRA Account**
Quote Name, Nationality, Phone, Address, E-Mail & PAN while sending contributions

R
abhaya
FOUNDATION
Central Office:
abhaya, 502
Vipanchi Residency
Masab Tank
Hyderabad -028

**Foreign Donors**

| | State Bank of India | AXIS BANK | AXIS BANK | AXIS BANK | State Bank of India |
|---|---|---|---|---|---|
| Beneficiary : | abhaya FOUNDATION | abhaya FOUNDATION (General) | abhaya FOUNDATION (Corpus) | abhaya Home of Happiness | abhaya FOUNDATION FCRA Account |
| Account No : | 33292038898 | 910010042902046 | 920010070298534 | 912010024839320 | 40101299440 |
| MICR Code : | 500002074 | 500211002 | 500211002 | 500211002 | Swift Code: SBININBB104 |
| IFS Code : | SBIN0004155 | UTIB0000008 | UTIB0000008 | UTIB0000008 | SBIN0000691 |
| Bank : | State Bank of India | AXIS Bank Ltd | AXIS Bank Ltd | AXIS Bank Ltd | State Bank of India |
| Address : | Plot No. 1272<br>Road No. 63A<br>SPL PBB, Jubilee Hills<br>Hyderabad | 6-3-879/9/B, 1Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | FCRA Cell, SBI<br>New Delhi Main Brach,<br>II Sansad Marg<br>New Delhi - 110001 |

abhayafoundation@yahoo.com / www.abhayafoundation.org / www.abhayahome.org